
ధర్మము

# మహర్షుల హితోక్తులు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!



మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014


# మహర్షుల హితోక్తులు



వ్యాసాయ విష్ణురూపాయ
వ్యాసరూపాయ విష్ణవే
నమోవై బ్రహ్మనిధయే
వాశిష్ఠాయ నమో నమః॥

రచన:


గోపరాజు వెంకటానందము
నిడదవోలు (534 303)




రచయిత

శ్రీ గోపరాజు వెంకటానందము గారు

వారి ధర్మపత్ని

శ్రీమతి సీతామహాలక్ష్మి

# అంకితం



మహర్షి వంటి మా అన్నగారు

**శ్రీ గోపరాజు సత్యనారాయణమూర్తిగారికి**

భక్తిపురస్సరంగా సమర్పితము.

# రచయిత

ఈ గ్రంథ రచయిత శ్రీ గోపరాజు వెంకటానందంగారి జననం **21-2-1919.** స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు. ఆంధ్ర ప్రదేశంలో సుమారు 50 సంవత్సరాల నుండి ప్రముఖ పత్రికా రచయితగా ప్రసిద్ధిచెందిన వీరు అనేక దిన, వార, మాసపత్రికలలో వివిధ విషయాలపై వ్రాసిన వ్యాసాలు "ఆనంద్" అనే కలం పేరుతో వార, మాస పత్రికలలో 'వీధి దృశ్యాలు' 'తెరచాటు 'దృశ్యాలు' శీర్షికల క్రింద వ్రాసిన విమర్శనా వ్యాసాలు అనేకమంది ప్రముఖులను, రాజకీయ నాయకులను ఆకర్షించినవి. పత్రికా రచయితగా వీరు వివిధ పక్షాలకు చెందిన అఖిల భారత నాయకులతో జరిపిన ఇంటర్వ్యూలు మరువలేని మధుర స్మృతులు.

వీరు సుమారు 40 గ్రంథాలు రచించారు. **1937** లో వీరు వ్రాసిన ప్రథమ గ్రంథము "ప్రపంచవీరులు" కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో మెట్రిక్యులేషన్ పరీక్షకు రెండు సంవత్సరాలు పాఠ్య గ్రంథముగా నిర్ణయించబడింది. **1962** లో వీరు వ్రాసిన **600** పేజీలు గల ఉద్గ్రంథం "ప్రపంచకథ" అనేకమంది పెద్దల ప్రశంసల నందుకుంది. వీరు రచించిన "మహాత్మాగాంధీ జీవితం" డాక్టర్ పట్టాభివంటి ప్రముఖుల మన్ననలను పొందింది.

**1952, 1958, 1962** సంవత్సరాలలో భారత దేశంలో జరిగిన జనరల్ ఎన్నికలలో వీరు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ పబ్లిసిటీ ఆఫీసరుగా నియమించబడ్డారు.

మద్రాసులోని "కాంగ్రెసు" వార పత్రికలోను, హైదరాబాదులోని "ది డెయిలీన్యూస్" అనే ఆంగ్ల దినపత్రికలోను వీరు కొంత కాలం ఉప సంపాదకులుగా పనిచేశారు. అంతేగాక "తాటి పరిశ్రమలు"

"భారత్ సేవక్" అనే మాస పత్రికలు, "విద్యాజ్యోతి" అనే విద్యా విషయక మాస పత్రిక వీరి సంపాదకత్వముననే వెలువడ్డాయి.

మహాత్మా గాంధీ శత జయంత్యుత్సవాల సందర్భములో భారత్ సేవక్ సమాజం ఆధ్వర్యమున ప్రచురింపబడిన గాంధీ సాహిత్యం - వంద పుస్తకాల ప్రచురణ కార్యక్రమం వీరి సంపాదకత్వముననే నిర్వహించబడింది.

వీరు రచించిన "నిడదవోలు చరిత్ర" ప్రథమ ముద్రణ ఆర్ష విద్యాభూషణ శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారి అధ్యక్షతను నిడదవోలులో జరిగిన బహిరంగ సభలో పురజనుల అభినందనల నందుకొన్నది.

వీరు వ్రాసిన "రామాయణంలోని రసవత్తర ఘట్టాలు" శ్రీ సుందరకాండ ప్రాశస్త్యము-పారాయణ విధానము" అనే గ్రంథములు పండితపామరుల ప్రశంసలు బడసినవి.

దేశంలోని వివిధ పత్రికలతోనే గాకుండా యువజనోద్యమం, గ్రంథాలయోద్యమం, హరిజనోద్యమం మొదలగు అనేక రాజకీయ, సాంఘిక; సాంస్కృతిక కార్యకలాపాలతో కూడా శ్రీ వెంకటానందం గారికి సన్నిహిత సంబంధముంది.

భారత స్వాతంత్ర్యోద్యమములో పాల్గొని స్వరాజ్య సాధనకు కృషిచేసిన స్వాతంత్ర్య సమర యోధులలో వీరు ఒకరు.

—o—

# విషయసూచిక


| విషయము | పేజి |
|---|---|
| ప్రస్తావన | |
| పండితాభిప్రాయం | |

## యువపర్వం

| | | |
|---|---|---|
| 1. | యుక్త వయస్సు .... .... .... | 14 |
| 2. | స్వార్థ త్యాగి లక్షణం .... .... | ,, |
| 3. | నిశ్చయత్వం కలిగియుండాలి .... .... | 15 |
| 4. | జ్ఞానాభివృద్ధికి మార్గం .... .... .... | 16 |
| 5. | అంతరాత్మ .... .... .... | 17 |
| 6. | మౌన సందేశం .... .... .... | 18 |
| 7. | నమ్రత, వినయం అవసరం .... .... | ,, |
| 8. | స్వంత అభిప్రాయాన్ని కలిగి యుండాలి .... | 20 |
| 9. | స్వప్నములు .... .... .... | 21 |

## యోగపర్వం

| | | |
|---|---|---|
| 10. | సర్వసంగ పరిత్యాగం .... .... | 23 |
| 11. | సన్యాస జీవితం .... .... .... | 24 |
| 12. | ఆధ్యాత్మిక సంపన్నులు ఎలా వుండాలి ? .... | 26 |
| 13. | ధ్యానమయ జీవితం .... .... .... | 27 |

14. భక్తియోగం .... .... .... 28
15. సత్సంగం .... .... .... .... ,,
16. యోగం అంటే .... .... .... 29

## సత్యాన్వేషణపర్వం

17. సత్యారాధన .... .... .... 31
18. ఆత్మార్పణ .... .... .... 33
19. ఏకాగ్రత .... .... .... .... 34
20. పవిత్రత కావాలి .... .... .... 37
21. గురువు .... .... .... .... 40
22. నీవే మంచి శిల్పివి .... .... .... 44
23. మంత్రం విశిష్టత .... .... .... 45
24. ప్రేమ సిద్ధాంతం .... .... .... 48
25. మృత్యుభయం .... .... .... 50
26. మహర్షుల సందేశం .... .... .... 51

—0—

# ప్రస్తావన

నిస్వార్థులు, ప్రతిభావంతులు, తపస్సంపన్నులు అయిన మహర్షులు ధర్మశాస్త్రాన్ని నిర్వచించారు. అవి శతాబ్దాల నుండి చెక్కు చెదరకుండా మానవాళిని ముందుకు నడిపిస్తూ వస్తున్నాయి.

ధృతి క్షమాదమోస్తేయం
శౌచమింద్రియ నిగ్రహం
ధీర్విద్యా సత్యమక్రోధ
దశకం ధర్మలక్షణం ॥

ధృతి, క్షమ, దమం, అస్తేయం, శుచి, ఇంద్రియ నిగ్రహం, బుద్ధి, విద్య, సత్యం, అక్రోధం అనే ఈ పది సులక్షణాలు కలది ధర్మమని మహర్షులు నిర్వచించారు.

సర్వేంద్రియములను జయించినవారు, అహంకారం లేనివారు, ప్రతిగ్రహాపేక్ష లేనివారు, అల్ప భోజనులు, ఆరంభ రహితులు, నిత్యసంతోషులు, సత్యవ్రతులు, శుభాచారులు, క్రోధ రహితులు, ధర్మతత్పరులు. సర్వతీర్థ ప్రియులు, తీర్థవిజ్ఞానులు మహర్షులుగా పేర్కొనబడ్డారు.

మహర్షులు మంత్రద్రష్టలు. కారణ జన్ములు. వారి జననములు, జీవితములు అతి విచిత్రంగా ఉంటాయి. వారు ఆత్మవిదులగుటచేత అణుమాత్రము కూడా వారిలో కీర్తికాంక్ష గాని,

ఇహసుఖాపేక్షగాని లేకుండా ఆత్మానందమే ప్రధానంగా భావించి జీవిస్తారు. ఆత్మజ్ఞానం పొందడమే తమ జీవితపరమాశయంగా తలచి అందుకు వారు కృషిచేశారు.

నికృష్ట దైనందిన వ్యవహారములు గాని. అశ్వరములగు వివిధ దేహ సంపర్కములు గాని వారిదృష్టి నాకర్షించవు. భారతీయ సంస్కృతినీ, విజ్ఞానమును విశ్వమునకు చాటిన ధర్మస్వరూపులువారు.

ఇక మన విషయం చెప్పవలసి వస్తే, మహర్షుల జీవితానికి పూర్తిగా భిన్నంగా ఉంటుంది.

మనకు తెలిసిన విషయం, కలిగిన జ్ఞానం బహు అల్పము. గర్వం మాత్రం అధికం.

అంతేకాదు. మనము నేడు అనేకమైన పనికిరాని విషయములలో తలలు దూర్చి అనేక నికృష్టగుణములకు నిలయమై జీవితాలను గడుపుచున్నాము.

నిజానికి మనలో కీర్తించదగిన ఎట్టి గొప్పదనం లేకపోయినా, ఇతరులు మనలను గొప్పవారని కీర్తించవలెనని మన ఆకాంక్ష. ఇట్టి నికృష్ట కోరికలను దృష్టిలో పెట్టుకొని, అదే మహత్తర ఆశయాలుగా మనం భావించి జీవితాలను గడుపుచున్నాము. కాని నిజానికి అవి ఆశయాలుకావు, ఆశలు మాత్రమే. ఆ ఆశలు ఫలించకపోతే నిరాశతో నిస్పృహ చెంది. ఇహపరములకు చెడి పతనం జెందుచున్నాము.

ధర్మానికి కృతయుగంలో నాలుగు పాదాలు, త్రేతా యుగంలో మూడుపాదాలు ద్వాపరయుగంలో రెండుపాదాలు. కలియుగంలో ఒక పాదము ఉన్నాయని ఋషి వాక్కు.

అయితే అంతా ధర్మాన్ని గురించి దీర్ఘోపన్యాసాలు ఇచ్చే వారే. అధర్మాన్ని ఆచరించడం వల్ల మనకొరిగేదేమిటో ఒక్కరు స్పష్టంగా చెప్పరు. అందరినీ ఉద్ధరించడానికి ఉద్దేశించబడ్డ ధర్మసూత్రాన్ని దాచిపెట్టి మెలికలు త్రిప్పి చెప్పడమెందుకు?

సామాన్యునికి కూడా అర్థమై, అతనిని ధర్మమార్గంలో నడిచేటట్లు చేసేదే సామాజిక ధర్మం, ఒక్కమాటలో చెప్పాలంటే మనం ఏ కార్యం చేస్తే, మనకు మనఃశాంతి లభిస్తుందో అదే ధర్మం. ఇంకా విడమర్చి వివరించాలంటే "మనం జీవితంలో మంచి ప్రయత్నాలు చేస్తే అవి మనకు మంచి ఫలితాలిచ్చి, ఆనందాన్ని కలుగజేస్తాయి" అనే సూత్రం ధర్మసూత్రానికి ప్రాతిపదిక అని గ్రహించాలి.

ఈ ధర్మసూత్రానికి నిత్యజీవితానికి విడరాని ముడి ఏర్పడి యుంది, "ధర్మం, సత్యం" అనే వాటికి ఎన్నికాలాలు, యుగాలు మారినా చలన మనేది గాని, మార్పు అనేది గాని, మినహాయింపు అనేది గాని లేవు, ధర్మం, సత్యం శాశ్వతత్వం గలవి, అవి సర్వ కాలాలకు సర్వ జనులకు సంబంధించినట్టివి.

ఆ నాటి నైతిక విలువలు వేరు, ఈనాటి నైతిక విలువలు వేరు. పూర్వపు వాటితో పోలిస్తే, ఈనాడు నైతిక విలువలు పత

నమై పోయినట్లు మనకు స్ఫురిస్తుంది. ఆ విధంగానే ఆనాటి తరాల చరిత్రను ఈ నాటి తరం చరిత్రతో బేరీజు వేసుకుంటే, మనుష్యుల భావాలలోను, దృక్పథంలోను విచిత్రమైన మార్పు కనిపిస్తుంది. ఆ నాటి ప్రజలది త్యాగమయ జీవితం. ఈనాడు ప్రజలదృష్టి కేవలం ధన సంపాదనమీద, సుఖభోగాలమీద కేంద్రీకరింపబడింది. ఈ దృక్పథం వల్ల భౌతిక సుఖభోగాలతో గడిపే జీవితాలు గాడి తప్పి, మానవ మనుగడకు మూలాధారమైన ధర్మం, సత్యం సిద్ధాంతాలకే మోసం తీసుకొనిరాగలిగే ప్రమాదం ఏర్పడుతున్నది.

"సత్య ధర్మాభి యుక్తానాం నాస్తి
మృత్యు కృతం భయమ్ !"

"సత్యాన్ని, ధర్మాన్ని అంటి పెట్టుకొన్న వారిని మృత్యుదేవత కూడా భయపెట్టలేదు," అని రామాయణంలోని యుద్ధకాండలో చెప్పబడింది. అందుకే మన పెద్దలు ధర్మాన్ని రక్షించుకోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

"ధర్మో రక్షతి రక్షితః"
"యతోధర్మస్తతో జయః"
సత్యాన్నాస్తి పరోధర్మః" "సత్యమేవ జయతే"

"ధర్మాన్ని మనం రక్షిస్తే, అది మనలను రక్షిస్తుంది."

"ధర్మం అనేది ఎక్కడ ఉంటే, అక్కడే జయం కూడా ఉంటుంది."

"సత్యాన్ని మించిన ధర్మం లేదు"
"సత్యం జయించి తీరుతుంది"

ఇంతటి ఆత్మ విశ్వాసంతో నిర్ధారణగా మన మహర్షులు ధర్మాన్ని గురించి, సత్యాన్ని గురించి సూత్రీకరించి సూక్ష్మంగా అమోఘమైన సందేశాన్ని ఇన్ని రకాలుగా మానవాళికి అందజేశారు. ఇది వారు మనకు వంశపారంపరంగా యిచ్చిన సంపద.

"భగవంతుని విశ్వసించి జీవితం గడుపు వారికి ఎట్టి కొరత ఉండదు. సకాలంలో సర్వము సమకూర్చబడతాయి." ఇదే హిమాలయాలలోని మహర్షులు మానవాళికిచ్చిన సందేశం.

"సత్యమే భగవంతుడు. భగవంతుడంటేనే సత్యం" (Truth is God. God is truth) అని అంటారు గాంధీజీ.

అట్టి సత్య సందేశమిచ్చిన మహర్షుల వాక్కులను ఏ విధంగా ఆచరణలో పెట్టి తరించాలో చెప్పేదే ఈ గ్రంథం.

ఏదో విధంగా బ్రతకడమే ప్రధానంగా మనం భావించి జీవించకూడదు. మన జీవితానికి ఒక అర్థం, ధ్యేయం, సాఫల్యం ఉండాలి. ఇవి లేని నాడు జీవితం వృధా.

కేవలం బ్రతకడమే తమ జీవిత ధ్యేయంగా భావిస్తే, అందరూ ఏలాగో, ఒకలాగు బ్రతుకును ఈడుస్తూనే ఉన్నారు. అట్టివి భారమైన బ్రతుకులే తప్ప ఆనందమైనవీ, అర్థవంతమైనవీ, తృప్తితో కూడుకొన్నవీ మాత్రం కాదు.

ఈ గ్రంధంలో పేర్కొన్న వన్నీ హిమాలయాలలో నివసిస్తున్న మహర్షుల వాక్కులు. తపో సంపన్నులైన వారి

అమృత వాక్కులకు ఆకర్షింపబడి, వాటిని ఆంధ్ర ప్రజానీకానికి అందించాలనే నాలోని కుతూహలమే నన్ను ఈ గ్రంథ రచనకు పురిగొల్పింది.

ఈ గ్రంథమును సాకల్యంగా పరిశీలించి ప్రోత్సహించి తమ అమూల్యాభిప్రాయాన్ని వ్రాసిన "పరసుఖానంద నాథ దీక్షా నామకులు, పాదుకాంత దీక్షాపరులు, రిటైర్డు ఎగ్జిక్యూటివు ఇంజనీరు (పి.డబ్ల్యు.డి.) శ్రీ సత్తిరాజు విశ్వనాథంగారికి నా కృతజ్ఞతా వందనములు. నేని గ్రంథమును వ్రాశానని తెలియజేయగానే, దీని ముద్రణకు అవసరమగు ఆర్థిక సహాయంజేసి, ఈ గ్రంథం వెలుతురు చూడడానికి తోడ్పడిన భక్తాగ్రేసరులు, లయన్సుక్లబ్బు డిప్యూటీ డిస్ట్రిక్టు గవర్నరు, కోస్టలు కెమికల్సు లిమిటెడ్ మేనేజింగు డైరక్టరు. సాహితీబంధువైన శ్రీ సుంకవల్లి గణేశ్వరరావు గారికి నా నమోవాకములు.

నాకు చేదోడు వాదోడుగా ఉండి ఈ గ్రంథరచనకు అన్నిహంగులు సమకూర్చడంలో సహకరించిన చిరంజీవి జి. పి. యం. రెడ్డికి నా అభినందనలు.

లోగడ నేను రచించిన అనేక గ్రంథాలను ఆదరించి ప్రోత్సహించినట్లే ఈ గ్రంథమును కూడా ఆంధ్ర మహాశయులు ఆదరించ గలరని ఆశిస్తున్నాను.

ఇట్లు,

**గోపరాజు వెంకటానందము**

గ్రంథకర్త

# పండితాభిప్రాయం.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

మిత్రులు, సౌజన్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలురు. ఆదర్శ ప్రాయులు గౌరవనీయులు శ్రీ గోపరాజు వెంకటానందంగారు రచించిన "మహర్షుల హితోక్తులు" అను గ్రంథమును నేను ఆమూలాగ్రము చదివి మహదానంద భరితుడనయితిని. వారు రచించిన హితోక్తులు ఆణిముత్యముల వంటి వ్యాసముల సంపుటి నేటి నాగరిక జీవనములో భౌతికవాదము వెంటబడి, మానవ జీవితమునకు మూలమైన ఆధ్యాత్మిక దృక్పథమునకు దూరమై అశాంత జీవితమును గడుపుచున్న మానవులకు ఇహపరమయిన శాంతిని, ఆనందమును పొందుటకు ఆచరణ యోగ్యములు అనుభవపూర్వకములైన మార్గములను సామాన్యులకు అందుబాటులోనున్న సులభశైలిలో ఈ గ్రంథమును వారు లిఖించినారు. తత్త్వములు ఇరువది నాలుగు.

(1) పంచ జ్ఞానేంద్రియములు. (2) పంచ కర్మేంద్రియములు (3) పంచ భూతములు (4) పంచ తన్మాత్రలు (5) మనోబుద్ధి, చిత్తాహంకారములు.

మనోబుద్ధ్య చిత్తాహంకారముల పర్యవేక్షణలో పది ఇంద్రియములు, భూత పంచకము. తన్మాత్ర పంచకముతో సత్సం

వలన మోక్షమును పొందవచ్చునని వారు కనుగొనిరి. ధర్మము, మోక్షము అను రెండు గట్ల మధ్య అర్థ కామములను "నది" ప్రవహించవలెనని చెప్పిరి.

ఋషి శబ్దార్థము "ఋక్ - ధర్మనే" అను దాని నుండి ఉత్పన్నమైనది. అర్థకామా సక్తులైన వారు జ్ఞానహీనులై మోహము వలన అకార్యములను చేయుచు ప్రపంచమును దుఃఖములో ముంచు నపుడు అట్టివారికి సరైన దృక్పథమును అలవడచేసి, వారిని అవివేకము నుండి మరల్చి మానవాళిని రక్షించు మనీషులే ఋషులు.

కేవలము అర్థ కామముల సంపాదనే ముఖ్యమని భావించి సుఖశాంతులను పట్టించుకొనకుండా "రాజ్యం వీరభోజ్యం" "Sunvival of the fittest" అను సిద్ధాంతములను అనుష్ఠించినచో అవి ప్రపంచమును మహా దుఃఖమునకు గురిచేయగలవు. వీనిని ఆశ్రయించినచో నిజానికి మానవాళికి సర్వ వినాశనమే ప్రాప్తించును.

ఆధ్యాత్మికమనునది సూక్ష్మ స్పందనము. అది తన సుఖమునే గాక, మానవాళి సుఖమును కూడా కోరునది. "Love thy neigh lom as thy self" అని క్రీస్తు చేసిన ఉద్బోధ, బోయవాడు క్రౌంచ పక్షిని కొట్టినపుడు ఆ బాధను అనుభవించిన వాల్మీకి మహర్షి జీవకారుణ్యము, హంసను బాణముతో కొట్టిన పుడు దానిని జీవింపజేసిన బుద్ధుని కారుణ్యము మానవాళికి సుఖ

వలన మోక్షమును పొందవచ్చునని వారు కనుగొనిరి. ధర్మము, మోక్షము అను రెండు గట్ల మధ్య అర్థ కామములను "నది" ప్రవహించవలెనని చెప్పిరి.

ఋషి శబ్దార్థము "దుక్ - ధర్మనే" అను దాని నుండి ఉద్భవించినది. అర్థకామా సక్తులైన వారు జ్ఞానహీనులై మోహము వలన అకార్యములను చేయుచు ప్రపంచమును దుఃఖములో ముంచు నపుడు అట్టివారికి సరైన దృక్పథమును అలవడచేసి, వారిని అవివేకము నుండి మరల్చి మానవాళిని రక్షించు మనీషులే ఋషులు.

కేవలము అర్థ కామముల సంపాదనే ముఖ్యమని భావించి సుఖశాంతులను పట్టించుకొనకుండా "రాజ్యం వీరభోజ్యం" ''Sunvival of the fittest" అను సిద్ధాంతములను అనుష్ఠించినచో అవి ప్రపంచమును మహా దుఃఖమునకు గురిచేయగలవు. వీనిని ఆశ్రయించినచో నిజానికి మానవాళికి సర్వ వినాశనమే ప్రాప్తించును.

ఆధ్యాత్మికమనునది సూక్ష్మ స్పందనము. అది తన సుఖమునే గాక, మానవాళి సుఖమును కూడా కోరునది. ''Love thy neigh lom as thy self" అని క్రీస్తు చేసిన ఉద్బోధ, బోయవాడు క్రౌంచ పక్షిని కొట్టినపుడు ఆ బాధను అనుభవించిన వాల్మీకి మహర్షి జీవకారుణ్యము, హంసను బాణముతో కొట్టినపుడు దానిని జీవింపజేసిన బుద్ధుని కారుణ్యము మానవాళికి సుఖ

శాంతులను ప్రసాదించి తమ సామర్థ్యమును నిరూపించుకొన్నవి. నిజమునకు ఆధ్యాత్మికము భౌతికమునకు శత్రువు కాదు. ఆధ్యాత్మిక విలువలతో కూడిన భౌతిక సంపదయే మానవాళిని ఆనంద మయము చేయును. అవి రెండును పరస్పరాశ్రయములు.

ఆధ్యాత్మిక వాదము పలాయనవాదము కాదు. బాధ్యతా రాహిత్యము కూడా కాదు. అట్టి కుతర్కంతో కూడిన ఆధ్యాత్మిక వాదమును ప్రచారము చేయువారు నిర్వీర్యులు, సోమరులు.

బయటకు భిన్నములుగ అగుపడు ఆధ్యాత్మిక, భౌతిక వాదములు నిజానికి పరస్పర చైతన్యమునకు దోహదకారులు. మన మహర్షులందరు గృహస్థులే. వారి ఆశ్రమములు స్వయం పోషకములే.

ఈ పై మాటలు చెప్పుటకు సులువుగ యున్నను, ఆచరణ యందు అంత సులభములు కావు. ప్రస్తుత పరిస్థితి యింకను విష మము. పాశ్చాత్య భావప్రభావము. భౌతికవాదము మనమీద సంపా దించిన ఆధిపత్యము దీనిని అసాధ్యముగనే కనుపింపజేయుచున్నది.

దీనిని మార్చుటకు స్వార్థముపై అదుపు, కోరికల ఉధృతి నుండి తిరోగమనము, భగవదారాధనము, సద్గురువు యొక్క అనుగ్రహము, సత్పురుషుల తోడి సాంగత్యము మొదలగు సాధనా కార్యక్రమములలో నిరంతరము కృషి చేయాలి. దీని మూలంగా దుర్గుణముల సాంద్రత తగ్గి సద్గుణముల సాంద్రత పెరిగి మనిషి మనీషిగా మారుటకు తోడ్పడును.

ఈ శాంత్యానందములను తాను అనుభవించుచు ఇతరులకు కూడా నిర్దిష్టములయిన మార్గములను సూచించుటకు అనేక విధములయిన సాధనములను అనుష్ఠించవలెను.

"ఆచార ప్రభవో ధర్మః" - అనగా ధర్మము ఆచరించుట నుండి పుట్టినది. ఆచరించకుండా కేవలము మాటలలో చెప్పు ధర్మము ధర్మము కాదు. భారతము నందు దానిని "ధర్మవ్యాజము" అని అనిరి. అనగా 'ధర్మము' అనే పేరు పెట్టుకొన్నది గాని అది ధర్మం మాత్రం కాదు.

నిజమయిన సాధకుడు ధర్మానుష్ఠానపరుడు కావలెను. దీని సంపాదనకై దైవానుగ్రహము కొరకు కృషి చేయవలెను సద్గురువు నాశ్రయించవలెను. తాను పరిశుద్ధుడు కావలెను. పరిశుద్ధులతో సాంగత్య మేర్పరచు కొనవలెను. తన ఆధ్యాత్మికాభివృద్ధి అంతఃకరణతో పరిశీలించుకొని ముందడుగు వేయవలెను.

ఈ విధములయిన సాధన ప్రక్రియలను యీ గ్రంథము చూపించుచున్నది.

శ్రీ వెంకటానందము గారు ఎంతయో కృషిచేసి అట్టి సాధన మార్గములను మహర్షుల సూక్తుల నుండి సంగ్రహముగ మనకు యిచ్చినారు. సాధకుడు పతనము కాబోవు ప్రమాదకరమైన లోయలను కూడ వారు సూచించినారు.

వారి గ్రంథములో పేర్కొనబడిన ఈ క్రింది శీర్షికలు చాల విలువైనవి.

1 యుక్త వయస్సు
2 నిర్భయత్వము కలిగియుండాలి.
3 నమ్రత వినయం - అవసరం.
4 స్వంత అభిప్రాయాన్ని కలిగియుండాలి,
5 సర్వసంగ పరిత్యాగం
6 సన్యాస జీవితం 7 సత్సంగం
8 గురువు 9 మంత్రవిశిష్ఠత

ఈ గ్రంథము సాధకులకు తమ ఆధ్యాత్మికాభివృద్ధిని పరిశీలించు కొనుటకు కొలబద్దగ ఉపయోగపడును. ఇందు నిర్దేశింపబడిన ధర్మములు తాము ఎంత వరకు అనుష్టింప గలుగుచున్నారో విమర్శించు కొన్నచో దీని నిజమయిన విలువను పొందిన వారగుదురు.

శ్రీ వెంకటానందం గారియొక్క ఒక ప్రజ్ఞ నన్ను ప్రత్యేకముగ ఆకర్షించినది. వారు ఎంతయో శ్రమపడువారు. ఎన్నియో గ్రంథములను చదివి వాటిని సంగ్రహ పరచి అందలి ముఖ్య విషయములను ఏ మాత్రము విడువక ఈ కాలము నందలి వారికి సులభమగు భాషలో అందెంచుటయందు అందివేసిన చేయి వారిది,

ఈ గ్రంథము అట్టి కోవకు జెందినది ఇది సాధక లోకమునకు అమూల్యమయిన సహాయము నొసగినది.

వారి కృషికి నా ఆరాధ్య దైవమయిన పార్వతీ పరమేశ్వరులు వారిని ఆశీర్వదింతురు గాక !

"ఓం నమో బ్రహ్మాదిభ్యో
బ్రహ్మవిద్యా సంప్రదాయ కర్తృభ్యో
వంశర్షిభ్యో, నమో గురుభ్యః"

(బ్రహ్మ మొదలగా గల వారికిని, బ్రహ్మ విద్యా సంప్రదాయమును అనుష్ఠించు వారికిని తమ తమ వంశముల యొక్క ఋషులకును, గురువులకును నమస్కారము.)

ఓం తత్సత్

పర సుఖానంద నాథదీక్షానామకులు, పాదుకాంత దీక్షాపరులు

శింగవరం,
నిడదనోలు మండలం,
ప॥గో॥జిల్లా 23-5-89

సత్తిరాజు విశ్వనాథం బి. ఇ.
ఎగ్జిక్యూటివు ఇంజనీరు
పి.డబ్ల్యు.డి (రిటైర్డు)

# యువపర్వం

## 1 యుక్తవయస్సు

పుష్పంగా రూపొందే ముందు ఏర్పడే మొగ్గ వంటిది మానవ జీవితములోని యుక్త వయస్సు. తన చుట్టూ ఆవరించి కొనియున్న వివిధ రకాలైన ప్రభావాలు, విరుద్ధాభిప్రాయాలు ఎదిగీ ఎదగని మొగ్గవంటి అతని మనసుపై పడి గందరగోళం సృష్టించకుండా, ఆ యుక్తవయస్కుని మనస్సుకు రక్షణ కావాలి. లేకపోతే అద్దంవంటి స్వచ్ఛమైన అతని మనసు ఎటువైపు పడితే అటువైపుకు మొగ్గి ఆ ప్రభావానికి వశమైపోయే ప్రమాదం ఏర్పడుతుంది.

అట్టి యుక్త వయస్కునికి ప్రేమ పూర్వకమైన మార్గ దర్శకత్వం, సరైన తర్ఫీదు చాలా ముఖ్యం. అందుకే పిల్లలను గురించి చిన్నతనంలో తల్లిదండ్రులు తగిన శ్రద్ధ వహించడం అవసరం. యుక్తవయస్సులో ఉన్న వారి మనసులలో కల్గే ఆలోచనలను, తద్వారా ఏర్పడే అలవాట్లను తీర్చిదిద్ది. వాటికి ఒక రూప కల్పన చేయవలసిన బాధ్యత పెద్దవారిపై ఉంది.

## 2 స్వార్థత్యాగి లక్షణం

స్వార్థపరత్వానికి - స్వార్థ త్యాగానికి మధ్య - ద్వేషం ప్రేమలమధ్య చాలా సునిశితమైన అడ్డు గోడలున్నాయి.

ఈ అడ్డుగోడలను అధిగమించి, ప్రతిఫలాపేక్ష లేకుండా ఇతర్లు లకు సహాయపడిననాడు మానవునికి కలిగే సంతోషానికి అవధు లుండవు. అంతేగాదు ఇది ఉన్నతోన్నతమైన ఆనంద సౌధానికి దారితీసి, మనోవికాసాన్ని కలుగజేస్తుంది, తనచుట్టూ నిర్మించు కున్న సరిహద్దు గోడల మధ్య అహంతో జీవిస్తున్న స్వార్ధపరు డైన వ్యక్తి ఈ ఆనందాన్ని అనుభవించలేడు. స్వార్ధత్యాగియైన వ్యక్తి తనలోని అహానికి ఒక శిక్షణనిచ్చి, దానిని ఉత్తమ కార్య కలాపాలకు వినియోగిస్తాడు. ఇది స్వార్ధపరునికి, స్వార్ధ త్యాగికి మధ్యనున్న భేదము

## 3 నిర్భయత్వం కలిగియుండాలి

మానవుడు మనోవికాసాన్ని పొందడానికి నిర్భయత్వాన్ని అందుకు అవసరమైన జ్ఞానాన్ని కలిగి ఉండడం చాలా అవసర. భయపడడమనేది పాపాలలోకల్లా పాపం. కాబట్టి నిర్భయంగా ముందుకు దూసుకుపోయి, సత్కార్యాలను ఆచరించడం ఉత్తముల లక్షణం. చెడు, భయము, దుఃఖము - వీటిని చూసి భయపడితే అవి మనలను వెంటాడతాయి. ధైర్యంతో ఎదుర్కొంటే అవి పారిపోతాయి. గొప్పవారైన వారందరూ నిర్భయంగా జీవించిన వారే. అన్ని రకాల భయాల నుండి పూర్తిగా వైదొలగడం వల్ల మానవుడు తన జీవితంలో మరొక అడుగు ముందుకు వేసినవాడు కాగలడు.

## 4 జ్ఞానాభివృద్ధికి మార్గము

ఆత్మ విశ్వాసము నిశ్చితాభిప్రాయములను కలిగి ఉండడం మానవాభ్యుదయానికి చాలా అవసరం. ఈ రెండూ జ్ఞానాభివృద్ధికి రెండు మెట్లువంటివి. ఈ రెండూ లేనిదే మానవుడు జ్ఞానమును పొందలేడు. ఎంతసేపు అతడు మాటల్లోను. వ్రాతల్లోను మాత్రమే జ్ఞానాన్ని గురించి చెప్పగలుగుతాడు. చిత్తశుద్ధి లేకుండా కొంత వరకు మాత్రమే మానవుడు తన మేధాశక్తితో సంఘంలో మెలగ వచ్చు. కాని, చిత్త శుద్ధితో అతడు హృదయాంతరాళంలో దాగి యున్న భావాలను కూడా గ్రహించగలడు. తాను చేబట్టిన కార్య కలాపాలలో ఆత్మ విశ్వాసంతో కూడిన నిశ్చితాభిప్రాయాన్ని కల్గి ఉండాలి. దీనివల్ల ఆతడు తనలోని నిస్పృహను, అడ్డంకులను అధిగమించగలడు. ఈ విధంగా ఏర్పడ్డ శక్తివల్ల ఆతడు బయట. లోపల కూడ అనేక విజయాలు సాధించగలడు.

## 5 అంతరాత్మ

మానవునికి గల స్నేహితులందరిలోను ఉత్తమ స్నేహితుడు తన-అంతరాత్మ మాత్రమే. తనలోని నిజమైన అంతరాత్మ యొక్క అనుభూతిని చవిచూచి, ఆనందించేవాడు ఎన్నడూ తాను ఒంటరి వాడినని భావించడు.

మానవ జీవితం యొక్క అంతిమ ధ్యేయం సత్యాన్వేషణం. దానిని మనసా, వాచా, కర్మణా సాధన చేసి ఆచరించిననాడు

మానవుడు ఆ ధ్యేయాన్ని అందుకోగలడు. అసత్య జీవితం గడపకుండా, తన అంతరాత్మకు వ్యతిరేకమైన ఎట్టి కార్యాలను చేయకుండా సాధన చేసిన నాడు, సత్యాన్వేషణమును సాధించడంలో సాధకుడు జయం పొందగలడు. ఎవరి అంతరాత్మ వారికి చక్కని గురువు.

భగవంతుడు నీలోనే ఉన్నాడు. అయితే నీ అంతరాత్మను నీవు తెలుసుకోగలిగిన నాడు నీలోని భగవత్స్వరూపాన్ని దర్శించగలవు. ఎవరూ ఎవరికీ ఇంత వరకు భగవంతుణ్ణి చూపించడం జరగలేదు. ఎవరికి వారే స్వతంత్రంగా తమ అంతరాత్మను దర్శించాలి, తద్వారా అందరిలోనూ ఉన్న ఆత్మను ఆతడు దర్శించగలడు. ఆ స్థితినే మహర్షులు భగవంతుడని అన్నారు. ఒకవిధంగా చెప్పవలసివస్తే అదే ఆత్మ సాక్షాత్కారం.

ఉత్తమమైన జ్ఞానం సంపాదించడానికి ప్రత్యక్ష అనుభవమే ఉత్తమ మార్గం. మిగిలిన మార్గాలన్నీ వృధా. ఆత్మానుభూతిని ఆత్మ సాక్షాత్కారాన్ని పొందడానికి చిత్తశుద్ధి, ఏకాగ్రత దృఢమైన మనో నిర్ణయము చాలా అవసరము. అపవిత్రమైన మనస్సుతో ఆత్మానుభూతిని. ఆత్మసాక్షాత్కారాన్ని పొందడం చాలా కష్టం. చిత్తశుద్ధి కలిగిన మనస్సు ద్వారానే ప్రతివారు ప్రత్యక్షానుభవమును పొందగలరు.

## 6 మౌన సందేశం

వేయి మందిలో సిద్ధులైనవారు ఒక్కరుంటారు. అయితే అట్టి వారిలో కూడా కొంత మంది సంకుచిత దృష్టితోను, లోభ దృష్టితోను, అహంకారంతోను, మూర్ఖస్వభావంతోను, ఉండడం కద్దు. అయితే జ్ఞానాన్ని, ఆత్మసాక్షాత్కారాన్ని సాధించే మార్గము వేరు. ఇది తెచ్చిపెట్టుకొన్న కొన్ని అద్భుతశక్తులవల్ల సాధ్య మయ్యే పనికాదు. గౌతమ బుద్ధుడు, క్రీస్తు, కొందరు మహర్షులు ఒక ప్రత్యేక కార్యాన్ని సాధించడానికి తాత్కాలికంగా మాత్రమే కొన్ని అద్భుతాలను చేశారు. వాటిని వారు ఎన్నడూ స్వార్థబుద్ధితో గాని, ప్రజలలో అలజడిని కలుగజేసి ఆకర్షించడానికి గాని చేయ లేదు,

ఒకరికి ఒక విషయాన్ని గురించి బోధించడానికి ఉత్తమ మార్గం మౌనం. మహర్షులైనవారు తమ సందేశాన్ని ఎప్పుడూ మౌనం ద్వారానే ప్రసరింపచేస్తూ వచ్చారు.

## 7 నమ్రత వినయం అవసరం

మాండూక్యోపనిషత్తు మనస్సు పొందే మూడు అవస్థలను గురించి చెప్పింది. జాగ్రదవస్థ, స్వప్నావస్థ, సుషుప్త్యవస్థ అవి, ఈ మూడు గాక నాల్గవది మరొకటి ఉంది. అది తురీయావస్థ (సమాధ్యవస్థ) అంటే బ్రాహ్మీభూతస్థితి. మనస్సును అధిగ మించిన స్థితి, అది ఆత్మస్థితి. అన్ని ఉపనిషత్తులలోను మాండూ క్యోపనిషత్తు చాలా ముఖ్యమైనదనీ, కష్టమైనదనీ పెద్దలంటారు.

జ్ఞానాభివృద్ధికి మొదటి మార్గం నమ్రతను, వినయాన్ని కలిగియుండడం, వినయాన్ని కలిగియుండడం వల్ల మనం నష్ట పోయేది ఏమీ లేదు సరికదా. దానివల్ల మనం ఎంతో లబ్ధిని పొందుతాము. ఇవి అలవడడానికి ప్రార్థన, ధ్యానం చాల అవసరం. ఇవి మన అంతఃశక్తిని పెంపొందిస్తాయి.

ఆధునిక మానవుడు జ్ఞానాన్ని ఇసుమంతైనా సంపాదించడానికి ప్రయత్నించకుండా గురుస్థానాన్ని పొందాలని ప్రయత్నిస్తూ ఉంటాడు.

శిరస్సు వంచి ఉండడం అలవాటు చేసుకుంటే తరువాత జీవితంలో తొట్రుపాటు పడకుండా నడవడం అలవాటు అవుతుంది. అనేక గండాలతోను, అడ్డంకులతోను, ధాటీపోటీలతోను, నిండియున్న ఈ జీవిత ప్రయాణంలో నీవు వినయంగా ఉండడం నేర్చుకో, అహంకారము, గర్వము అనేవి రెండూ నీ జీవిత ప్రయాణంలో గొప్ప అడ్డంకులు వంటివి. నీవు వినయంగా ఉండనినాడు జీవిత పాఠాలు నేర్చుకోలేవు సరికదా నీ అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది.

ఆధ్యాత్మిక మార్గములో నడవాలని అనుకున్నప్పుడు వినయంగా ఉండి తీరడం అవసరం. అహంకారము జీవిత పంథాకు అనేక అడ్డంకులను కలిగిస్తుంది. దానితో నీవు విచక్షణాశక్తిని కోల్పోతావు. విచక్షణాశక్తి అనేది సూక్ష్మంగాను, పదునుగాను ఉంటుంది. అది లేనినాడు నీ హేతువాదము సరిగా పనిచేయదు. అంతేగాకుండా మనసు కూడా ఇంగిత జ్ఞానాన్ని కోల్పోతుంది.

అప్పుడు జ్ఞానసముపార్జనకు గందరగోళముతో నిండిన మనసు మంచి పరికరము కాజాలదు.

జీవితంలో కలిగే గొప్పలు, దెబ్బలు మనకు కొన్ని పాఠాలను నేర్పుతూ ఉంటాయి. అయితే వాటిని ప్రచ్ఛన్న రూపంలో వచ్చిన భగవంతుని ఆశీస్సులుగా భావించిననాడు వాటి నుండి మనం మంచి గుణపాఠాలను నేర్చుకొన గలిగినవారము కాగలము.

## 8 స్వంత అభిప్రాయాన్ని కలిగియుండాలి.

"మంచి మనసు గల మనిషికి చెడ్డ అనేది అసలు ఉండనే ఉండదు. ఒకవేళ అనుకోని సంఘటన ఏదైనా తన అభివృద్ధికి అడ్డుగా తగిలితే, దానిని తన కనుకూలంగా మలచుకోగలిగే శక్తిని ఆతడు కలిగి ఉండాలి." అని గౌతమ బుద్ధుడు అన్నాడు.

నీ మనసులో కల్గిన అభిప్రాయాలన్నీ నిజానికి అవి ఇతరుల అభిప్రాయాలు మాత్రమే. ఇతరుల అభిప్రాయాల మీద జీవించేవారు తమ జీవితంలో ఏదైనా ఒక విషయంపై నిర్ణయాన్ని చేయగలిగే శక్తిని కోల్పోతారు, వారు తమ స్వంత అభిప్రాయాలను వెలిబుచ్చ లేరు.

భయమనేది నీ శత్రువులందరిలోను నీకు గొప్పశత్రువు. అది నీ అంతర్గతంలో నివసిస్తున్న భూతం వంటిది స్వేచ్ఛా, స్వాతంత్ర్యం అనే నిచ్చెనకు నిర్భయత్వం అనేది మొదటి మెట్టుగా ఉండాలి.

# 9 స్వప్నములు

స్వప్నమనేది మనస్సు యొక్క సహజ స్థితి. మెలకువ, నిద్ర రెండింటి మధ్య ఉన్న స్థితి స్వప్నం. నిద్రపోతున్న సమయంలో ఇంద్రియాలు జ్ఞానశక్తులకు అడ్డుపడినపుడు మనస్సు మైమరచిన తలంపులను (జ్ఞాపకాలను) తిరగదోడడం ప్రారంభిస్తుంది. ఆ విధంగానే మైమరచిన స్థితిలో మనస్సునందు అట్టడుగున దాగియున్న కోరికలు తలెత్తటానికి ప్రయత్నిస్తూ ఉంటాయి. నిద్రలో ఇంద్రియాలు ప్రాపంచిక జ్ఞానాన్ని పొందలేని పరిస్థితిలోను, చైతన్యంతోకూడిన మనస్సు విశాంత్రి పొందిన సమయంలోను వచ్చే తలంపులు స్వప్నములు అని అనబడును. కలల ద్వారా మనలో దాగియున్న వ్యక్తిత్వపు స్థాయిని మనం గ్రహించవచ్చు. ఇవి ఒక్కొక్కప్పుడు మనలోని బలహీనతలను రూపుమాపుకోవడానికి సహాయపడుతూంటాయి. 808.881
VEN

కలలలో మనకు వచ్చిన తలంపులను చైతన్యవంతం చేసి వాటికి ధ్యానం ద్వారా శాశ్వత పరిష్కార మార్గం కనుగొనవచ్చును. ACC NO. 2220
Rs. 10.00

మనము నిత్యజీవితములో సర్వజ్ఞత్వము కలిగియున్ననాడు మన మనసులో భూతానికి తావెక్కడిది? ఆధ్యాత్మిక శక్తి లేనివారికి, భగవంతునియందు విశ్వాసం లేనివారికి మాత్రమే భూతా

లను గురించి ఆలోచన వస్తుంది. నిజానికి మానవుని హృదయంలో భగవంతునికి వ్యతిరేకంగా ఉన్న భావమే గొప్ప భూతం.

మనకు వచ్చే స్వప్నములన్నీ వెంటనేగాని తర్వాతకొన్నాళ్ళకు గాని నిజమయ్యే అవకాశము ఉంది. భయాన్ని కలిగియుండడం వల్ల నే ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుందని మనకుతెలుసు. అయితే మనకు వచ్చిన కొన్ని స్వప్నాలవల్ల నిజంగా మనం ప్రమాదాన్ని కొని తెచ్చుకొంటున్నాము. మన ఊహల నుండి వెలువడే పెద్ద రోగంవంటిదీ భయం. అన్ని రకాల భయాలను, గందరగోళాలను మన ప్రత్యక్ష అనుభవాలతో ఎదుర్కొనడం అవసరం. అప్పుడు వాటిని సులువుగా మనం అధిగమించవచ్చు.

# యోగపర్వం

## 10 సర్వసంగ పరిత్యాగం

మానవునికి సర్వం పరిత్యాగం చేయడమనేది కత్తిమీద సాము వంటిది. అది అదృష్టవంతులైన కొద్దిమందికి మాత్రమే సాధ్యం కాగలదు. అందరికీ అది సాధ్యంకాదు. తన చుట్టూ ఉన్న వాతావరణంలో తామరాకుమీద నీటి బొట్టువలె సంబంధాన్ని కలిగి యుండడం సరైన ఆత్మజ్ఞానమును కలిగి యుండడం సర్వసంగ పరిత్యాగానికి ముఖ్యముగా కావలసినవి.

ఈ ప్రపంచమంతా ఒక విద్యాలయం వంటిది. ఈ ప్రపంచాన్ని గురించి పాఠాలు నేర్చుకొనడానికి నీవు కేవలం ఇతరుల మీద ఆధారపడి యుండకూడదు. ప్రపంచంలోని ప్రతి విషయాన్ని గురించి నీ అంతట నీవే నేర్చుకోగలిగి ఉండాలి.

అసూయ అనే చెడు గుణం మానవుని అహంకారం నుండి ఉద్భవిస్తుంది. స్వార్థపరత్వం వల్ల, తనచుట్టూ ఉన్న వాటితో గల అనుబంధం వల్ల అది పెరుగుతూ ఉంటుంది.

శతాబ్దాల తరబడి మానవుడు తన కోర్కెలను ఏదో విధంగా తీర్చుకుంటూనే ఉన్నాడు. అయినప్పటికి అతడు ఇంకా దుఃఖ పూరితుడుగానే ఉంటున్నాడు. దీని నుండి విముక్తి చెంది సత్యానుభూతిని పొందాలంటే అతడు తన చుట్టూ ఉన్న అనవసర

అనుబంధాలను, ఆటంకాలను తెగతెంపులు చేసుకొని స్వేచ్ఛగా ఉండాలి.

భోగి కానివాడు యోగి కాలేడన్నట్లుగా, ప్రాపంచిక విషయాలన్నింటిని మానవుడు ముందుగా చవిచూడడం అవసరం. తద్వారా వాటిలోని విలువలను విశ్లేషించి అర్ధంచేసుకుని, ఆ తర్వాత సర్వసంగ పరిత్యాగం చేయడం మంచిది,

సర్వసంగ పరిత్యాగం కత్తిమీద నడవడం వంటిది. అది చాల కష్టతరమైనది. ప్రతి అడుగులోను క్రిందికి పడిపోయే ప్రమాదం ఉంది. సర్వసంగ పరిత్యాగానికి స్వార్ధచింతనం అనేది మరీఎక్కువ ఆటంకాలను, ప్రతిబంధకాలను కలిగిస్తుంది. ఎవరైతే నిర్భయత్వాన్ని కలిగియుండి, అనుబంధాలపట్ల ఆకర్షణలపట్ల, ప్రలోభాల పట్ల దూరంగా ఉంటారో వారు మాత్రమే ఈ మార్గాన్ని నడవగలరు. పైన చెప్పిన అడ్డంకుల నన్నింటిని అధిగమించి ధృడమైన మనస్సుతో జ్ఞానంవైపు ఎవరైతే పయనిస్తారో వారే ఈ మార్గంలో విజయిం పొందగలరు,

# 11 సన్యాస జీవితం

భిక్షాటన అనేది సన్యాసులకు తప్పనిసరి. కాని, అది ఇతరులకు చాల అవమానకరమైనట్టిది. సర్వాంతర్యామియైన భగవంతుని కరుణపై ఆధారపడే వారికి జీవించడానికి అవసరమైన ఆహారం ఉండడానికి ఇల్లు మొదలయినవి వాటంతటవే సమకూరగలవని

కొందరి పెద్దల అనుభవాలవల్ల తెలుసుకో బడింది. నిత్య జీవితావసరాల కొరకు మానవుడు వ్యధ చెందడంలో ఆతనికి భగవంతునిపై పూర్తి విశ్వాసం ఏర్పడలేదని తెలుస్తున్నది. తమ తుది శ్వాసవరకు భగవంతుడే తమ యావదాస్థి అనీ, భగవంతుడు తప్ప తమను ఎవ్వరూ ఏమీ చేయలేరనీ, భగవంతుడు ఎల్లవేళలా తమ ముందు నడుస్తూ తమ అవసరాలను తీర్చగలుగుతున్నాడని అనేక మంది మహాత్ములు నమ్మతూ వచ్చారు.

ఆత్మ జ్ఞానాన్ని పొందడానికి కాషాయ దుస్తులు ధరించి సన్యసించనక్కరలేదు. కావలసిందల్లా ఈ మార్గాన్ని కోరుకునే వారు. మనసా, వాచా, కర్మణా క్రమశిక్షణతో జీవిస్తూ నిరంతరం ఆధ్యాత్మిక సాధన చేస్తూ ఉండాలి. సన్యాసి వేషంలో ఉన్న స్వామి అందంగా ఆనందంగా కనిపించవచ్చు. కాని, నిజమైన ఆధ్యాత్మిక సాధన చేసే వ్యక్తిగా జీవించడం ఎంతో కష్టం కదా!

ఎవరూ కూడా మనస్సులోని కోర్కెలను విసర్జించకుండా కేవలం బ్రహ్మచర్యాన్ని అవలంబించినంత మాత్రాన ప్రయోజనం లేదు. వారి ప్రాధమిక అవసరాలపై తగిన అదుపు లేకుండా సన్యాశాశ్రమం స్వీకరించకూడదు.

"అదృష్టమనేది ఒక లాటరీ వంటిది. నీవు దానిని కోరి నప్పుడు అది నిన్ను విడిచి పారిపోతుంది. నీవు దానిపట్ల విము ఖత చూపించినపుడు అది నిన్ను కౌగిలించుకుంటుంది. అని

స్వామి వివేకానంద అన్నారు. ఆత్మ సాక్షాత్కారం పొందడానికి సాధనలో రాటుదేరి నవచైతన్యంతో విలసిల్లే మనస్సు అవసరం.

కేవలం ఒక్క సన్యాసం నిరాశను, నిస్పృహను అశాంతిని కలుగజేస్తుంది, సన్యసించిన వారు తమ జీవితాశయాన్ని గురించి, తమ సమస్యలను గురించి ఎక్కువగా తెలుసుకోవాలి. తమ కోసం ఎదురు చూస్తున్న ప్రపంచ ప్రజలకు తగు సందేశం ఇచ్చే స్థితిలో వారు ఉండాలి. సర్వసంగ పరిత్యాగం చేసినవారు తమకు ఆదర్శప్రాయులని. వారిని అనుసరించాలని ప్రపంచ ప్రజలు భావించాలి. నిజానికి అనేక మంది గృహస్తులు సన్యాసుల కంటె ఎంతో వున్నత స్థితిలో వున్నారు. బాహ్యాడంబర జీవితం కంటె ఆత్మజ్ఞానాన్ని కలిగియుండడం చాల అవసరం.

## 12 ఆధ్యాత్మిక సంపన్నులు ఎలా ఉండాలి?

అధ్యాత్మిక సంపన్నుడైన వ్యక్తి పేరు కొరకు కీర్తికొరకు ప్రాకులాడితే, అవి అతని పతనానికి దారి తీస్తాయి. అంతేకాక అతని అభ్యున్నతికి అవి చాలా ఆటంకాలు కల్పిస్తాయి.

అధ్యాత్మిక దృక్పధం గల వ్యక్తి ప్రాపంచిక వ్యవహారాలతో సంబంధం లేకుండా సర్వసంగ పరిత్యాగం చేసినప్పటికి, పేరు - కీర్తి కావాలని కోరుకుంటే, అవి అతని మనసులో అట్టడుగున దాగియున్న కోరికలుగా భావించవలసి వస్తుంది. ఆధ్యాత్మికంగా పురోగమించాలని భావించే వ్యక్తి మనసా. వాచా, కర్మణా భగవంతునికి తన జీవితాన్ని సంపూర్తిగా అర్పణ చేసుకొని తన

కోరికలను తుదముట్టించుకోవాలి. అట్టివానికి వ్యక్తిగతమే కోరికలనేవి ఏమీ ఉండకూడదు. అటువంటి మహర్షి దేశం మారుమూలలో గాని, హిమాలయా పర్వత ప్రాంతాలలో గాని ఎక్కడ ఉన్నప్పటికి, మానవజాతి పురోభివృద్ధికి ఆ మహనీయుడు సహాయపడి నడిపించగలడు,

## 13 ధ్యానమయ జీవితం

మమతానుబంధం నా తల్లివంటిదైతే, అహంకారం నా తండ్రి వంటిది. ఈ రెండూ నాలో చనిపోయాయి. కాబట్టి ఇంక నేను చేయవలసింది ఏమీలేదు, ఈ ప్రపంచంలో ఏమి చేయడానికి, నాకవసరమైందీ కూడా ఇప్పుడు ఏమీలేదు" అని ఒక స్వామీజీ అన్నారు.

నీవు మమతాను బంధం, అహంకారం, గర్వం విడిచి పెట్టినపుడు ఇంక నీకు జీవితంలో ధ్యానం చేయడమే సహజ ప్రవృత్తి అవుతుంది. అప్పుడు నీవు ధ్యానంకొరకు ప్రత్యేక కృషి అంటూ ఏమీ చేయనక్కర లేదు, నీ జీవితమే ధ్యానమయంగా మారుతుంది.

నీవు తెలుసుకున్న అనేక జ్ఞానమార్గాలు నీలో ఒక స్వంత అభిప్రాయాన్ని కలుగజేస్తాయి. నీవు తెలుసుకున్న కొలది ఇంకా నూతన జ్ఞానాన్ని తెలుసుకోవాలనే కుతూహలం నీలో కలుగుతుంది. నీయొక్క విచక్షణా జ్ఞానం పదును తేరినపుడు నీవు నిర్ణయించు కున్న జ్ఞానమార్గానికి నీవు కట్టుబడి ఉంటావు.

## 14 భక్తి యోగం

భక్తియోగం ముఖ్యంగా స్వార్థత్యాగం. ఆరాధన, కనికరము కలిగియుండడం మీద ఆధారపడి ఉంది. ఈ భక్తి మార్గంలో సాధకునికి ముఖ్యంగా కావలసిన సద్గుణాలు వినయం, ఔదార్యం, పవిత్రత, నిరాడంబరత్వం, చిత్తశుద్ధి, భక్తియోగం హృదయానికి సంబంధించిన విధానం. భక్తి మార్గాన్ని అనుసరించేవారు తమ హృదయవేదనను భగవంతునికి నివేదిస్తారు. భక్తి మార్గంలో జీవిస్తున్నవారు భచవంతుని గురించి చెప్పినప్పుడు, విని నప్పుడు లేక అందరు కలసి భజన చేస్తున్నప్పుడు పారవశ్యం పొంది కంట నీరు కారుస్తూ ఉంటారు. ఇట్టివారు అధ్యాత్మికంగా తమ వ్యక్తిత్వం భగవంతునిలో లీనం కావాలని కోరుకోరు. కాని, భగవత్ సేవలోనే ఎల్లప్పుడూ నిమగ్నులై యుంటారు. ఈ భక్తి యోగం ప్రకారం భక్తుడు దైవానికి సమీపములో ఉంటూ విమోచనము కోరతాడు. దైవసాన్నిధ్యంలో విమోచనం కోరడం అంటే భక్తుకు నిరంతరము భగవంతునికి సమీపములో ఉంటూ, స్వర్గధామంలో ఉన్నట్లుగా అనుభూతిని పొందుతూ ఉండడం. చాలా మంది ఈ మార్గాన్నే అవలంబిస్తారు కాని. అందరూ భావించినట్టుగా ఇది అంత సులభమైన మార్గం కాదు. భక్తియోగం అంత విశ్వాసంతో అనుసరించేది కూడా కాదు.

## 15 సత్సంగం

శాస్త్ర పఠనం, వేదాధ్యయనం మానవాభ్యున్నతికి చాలా మంచివే గాకుండా చాలా సహాయకారిగా కూడా ఉంటాయి. కాని,

సత్సంగము లేకుండా కేవలం అటువంటి అధ్యయనం మనిషిని అహంకార పూరితుణ్ణి చేస్తుంది. శాస్త్ర పఠనం, వేదాధ్యయనం చేస్తూ సత్సంగం చేసినవారు తమ నడతలో చాలా నిరాడంబరం గాను, ఉదారం గాను, ఇతరులకు మార్గదర్శకులు గాను ఉంటారు. సత్పురుషుల సంగమమే సత్సంగం. సత్సంగమనేది కల్పతరువు వంటిది. అది మనకు సమస్తమును ప్రసాదిస్తుంది.

ఆధ్యాత్మిక మార్గంలో కాలిడిన ప్రారంభకులు తాము అనుసరిస్తున్న మార్గాన్ని గురించి గొప్పలు చెప్పుకుంటూ వాద ప్రతివాదములు చేస్తూంటారు. అయితే నిజం తెలిసినవారు ఈ మార్గాలన్నీ ఒకే గమ్యస్థానానికి దారితీస్తాయని చెబుతారు. ఈ మార్గాలలో ఒకటి ఎక్కువ, మరొకటి తక్కువ అనే భేద భావం ఏమీలేదు. ఇందులో ఎవరు ఏ మార్గాన్ని అవలంబించిందీ ప్రధానం కాదు. అయితే వారు తమ మనసు ఏ వైపున మొగ్గుచున్నదో, దానిని జాగ్రత్తగా పరిశీలించి, ఇతర విధానములతో ఐక్యం చెందకుండా ఉండాలి.

## 16 యోగం అంటే

ప్రపంచంలోని ప్రజలు తమ కడుపులను ఆహారపదార్థాలతోను, ధనరాసులతోను ఎలా నింపుకోవాలో తెలుసుకున్నారు. కాని, తమ హృదయాంతరాళాన్ని ఏ విధంగా నింపుకోవాలో మాత్రం వారు తెలుసుకోలేదు.

నిజానికి మానవుడు ఏదీ పరిత్యాగం చేయవలసిన అవసరం లేదు. కాని. కూడబెట్టాలనే ఆలోచనను మాత్రం పరిత్యజించాలి.

ప్రకృతిలోని సంపద శక్తులు అన్నీ భగవంతునికి చెందిన వనీ తాము కేవలం పనిముట్లమనీ మహాత్ములు చెబుతూ ఉంటారు.

మానవ మేధస్సు అనేక ఆశ్చర్యకరమైనటువంటి కార్యాలను సృష్టిస్తూ ఉంటుంది. కాని, అహింస అనేది మాత్రం హృదయానికి సంబంధించినది, దానిని మేధాశక్తి ద్వారా సాధించలేము.

మానవ మేధస్సుతో అన్నిస్థాయిలలోను ఇంద్రి వాంఛలు మనోవికారాలు పుట్టుకతో పుట్టిన బుద్ధులు మొదలగు సమస్త మానసిక అవస్థలను సన్మార్గం వైపు సమన్వయ పరచడమే యోగమంటే. ఇదంతా మానవ జీవిత పరిణామానికి సంబంధించి నట్టిది.

# సత్యాన్వేషణ పర్వం

## 17 సత్యారాధన

జీవితమనేది అనేక దురదృష్టాలతో కూడుకున్నదనే విషయం సత్యం. అయితే, తన మానసిక ఆలోచనలను, తన చుట్టూ ఉన్న పరిస్థితులతో సమన్వయం చేసుకుని వాటిని తమకను గుణంగా మలుచుకుని జీవించేవారు అదృష్టవంతులు. అన్నిటికంటే కాలం అతి ముఖ్యమైనది. దీనికి - తోడుగా సాధన చేయడం, సదాలోచనలు కలిగియుండడం మానవునికి గొప్ప సంపద. సరైన సమయంలో తన ఆలోచనలను, శక్తి సామర్థ్యాలను వెలిబుచ్చి ప్రదర్శించడానికి "అదృష్టమనేది" మానవునికి చక్కని అవకాశాన్ని కలుగజేస్తుంది.

నీవు ఎప్పుడు దేనిని గురించి ఆలోచించినా మొత్తం మానవ జాతినంతను దృష్టిలో ఉంచుకోవాలి. ముందుగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి. తరువాత నీ మేధస్సుకు పదును పెట్టాలి. ఆ తరువాత నీ ఆవేశ కావేషాలను, మనోవికారాలను అదుపులో పెట్టడం నేర్చుకోవాలి, అప్పుడు నీవు నీ ధ్యేయాన్ని సాధించ డానికి కృషిచేయాలి. ఆధ్యాత్మిక పథంలో పయనించే వ్యక్తికి మూఢభక్తితో కలిగిన దేశారాధన పనికిరాదు. అది దైవచింత నకు ఆటంకాన్ని కలుగజేస్తుంది. దైవారాధనలో నిమగ్నుడైన మానవునికి హింసా ప్రవృత్తి ఉండకూడదు.

నాగరికత అనేది మానవుని బాహ్య ప్రవృత్తికి సంబంధించినది. సంస్కృతి అనేది అంతర్గత నడతకు సంబంధిచినది. ఆధునిక ప్రపంచంలో ఈ రెండింటి యొక్క సమన్వయం చాల అవసరం. భారతీయ సంస్కృతి చాల గొప్పదే కాకుండా అత్యున్నతమైనది కూడా. కాని, మన నాగరికతకు మాత్రం ఆంగ్లేయుల సహవాస దోషం పట్టింది. ఇది ఇప్పటికీ దేశంలో అనేక సమస్యలను సృష్టిస్తున్నది.

ప్రపంచంలోని అన్ని గొప్ప మతాలు ఒకే సత్యం నుండి ఉద్భవించాయి. సత్యారాధన అవలంబించ కుండా మనం మతాన్ని అనుసరిస్తూ ఉంటే అది గ్రుడ్డివాడు గ్రుడ్డివాడిని నడిపించినట్లుగా ఉంటుంది. దైవాన్ని ఆరాధించేవారంతా అందరినీ ప్రేమించగలగాలి. ప్రేమ అనేదే ప్రపంచ మతం. మనసులో ఏ మతాన్ని గురించి ఏ భావం లేని వారు ప్రపంచంలోని వివిధ మతాల సరిహద్దులు దాటి నిజమైన సత్యాన్ని చూడగలరు. మతం సిద్ధాంతాలలో గాని రాద్ధాంతాలలో గాని లేదు. ఆచరణమే మతం. అనుష్ఠానమే మతం, దైవసాక్షాత్కారమే మతం.

నీవు నీ ఇంద్రియాలన్నిటిని అదుపులో పెట్టి, ప్రపంచ వాసనలకు దూరంగా ఉన్ననాడు నీమనసులో జ్ఞానోదయం కలుగుతుంది. అపుడు నీ మనసు సూటిగా ఒకే ఒక విషయాన్ని గురించి ఆలోచించడంలో శిక్షణ పొందుతుంది. ఉన్నతమైన ఆత్మవికాసానికి అవసరమైన శాంతచిత్తము, సత్త్వగుణం అలవాడతాయి.

ధ్యానాన్ని ఆచరించడం, ప్రపంచ వాసనలకు దూరంగా ఉండడం ఈ రెండూ జ్ఞానం పొందడానికి మార్గాలు. నిజమైన ఆధ్యాత్మిక జీవితం గడపడానికి గట్టి మనస్సంకల్పం అవసరం. ఆ నాడు ప్రపంచంలో నీవు చూస్తున్నవన్నీ అశాశ్వతం గాను, అసత్యం గాను కన్పిస్తాయి.

ఎవరైనా ఒకరు తమ మతమే గొప్పదని, నిజమైనదని అంటే వారు మూర్ఖత్వంతో ప్రజలను, తన అనుచరులను వంచన చేస్తున్నారని అర్థం. ద్వేషం అనేది విషం వంటిది. అది మానవాళి వృద్ధిని నాశనం చేస్తుంది. అన్ని మతాలకు మూలసిద్ధాంతం, పునాదిరాయి ప్రేమ మాత్రమే - అని గ్రహించడం అవసరం.

## 18 ఆత్మార్పణ

నీవు నీవుగా మాత్రమే ఉండు. నీవుగా ఉండకుండా కపటంతో, మోసంతో నటిస్తూ మరొకరిగా ఉండకు.

మహర్షులైన వారు, గొప్ప సన్యాసులైన వారు ఏ మతం తోను లేక ఏ సిద్ధాంతంలోను తాదాత్మ్యం చెంది ఉండరు. వారు అటువంటి వాటికన్నిటికీ అతీతంగా ఉంటాదు. వారు ప్రపంచ మానవాళికూకంతకు చెందిన వారు.

ఆత్మసాక్షాత్కారం పొందడానికి ఆత్మార్పణ చేయడం గొప్ప మార్గం. పైగా అది సులువైనది కూడా. ఆత్మార్పణ చేసినవారు ఎల్లప్పుడు దైవే శక్తివల్ల కాపాడబడుతూ ఉంటారు.

సర్వం త్యాగం చేసి, దైవాన్నే నమ్ముకొని జీవిస్తున్న వారికి ఏ రక్షణ లేకపోయినా దైవ రక్షణ మాత్రం ఎల్లప్పుడూ ఉంటుంది. అదే వారిని కాపాడుతూ ఉంటుంది.

వృద్ధాప్యం పసి వయసు వంటిది. అది పూర్తిగా అరుపులతోను, ఉద్ధానపతనాలతోను కలిగి యుంటుంది. కాని, ఆధ్యాత్మిక సంపన్నులైనవారు వృద్ధాప్యంలో మరింత ఆత్మవికాసం కలిగిన వారిగా ఉంటారు. ఆదశలో వారికి చిన్నపిల్లల చేష్టలు చేయడం వంటివి, అరవడం వంటివి ఉండవు. ముందుగా వారు తమ హృదయాలను పవిత్రం చేసుకుని, ఆ తరువాత వారు ఉన్నత స్థాయికి చెందిన చైతన్యానుభవాన్ని పొందుతారు.

## 19 ఏకాగ్రత

మేధావులైన వారికి మనలను సరైన మార్గంలో నడపలేని స్థితి ఒకప్పుడు వస్తుంది. అటువంటి సమయాలలో మన హృదయాలలోని సహజ జ్ఞానం మాత్రమే మనకు సరైన మార్గాన్ని చూపించగలదు. మేధావులైన వారు ప్రతి విషయాన్ని పరీక్షించి, లెక్కకట్టి, నిర్ణయాలుచేసి, దీనిని ఆమోదించడమా, వద్దా అని గుంజాటనలో పడి తమ మనసులలో కలియద్రొక్కుకుంటూంటారు. కాని సహజ జ్ఞానం కలవారికి వారి హృదయాలలో దాగియున్న అంతర్ జ్ఞానం ప్రవాహంగా పెల్లుబికి మార్గాన్ని చూపిస్తుంది. అప్పుడు వారి మనసు శాంతి చిత్తముతో నిండియుంటుంది. పవిత్రతను సంతరించుకుని పెల్లుబికిన ఆ అంతర్

జ్ఞానం మానవ చైతన్యాన్ని వికసింప జేస్తుంది. అప్పుడు వారు విషయాలను స్వచ్ఛంగా చూడడం జరుగుతుంది, జీవితమనేది అనేక విషయాలతో విస్తరించి యున్నట్టిది. మనం ఎరుగని విషయాలు అనేకం మన కంటపడ కుండా తప్పుకుంటూంటాయి, అయితే అనేక అనుభవాల పరంపరలతోను, ప్రత్యక్ష స్వానుభవాల తోను మన హృదయంలోని సహజమైన అంతర్ జ్ఞానం అక్కడి కక్కడే పెల్లుబికి, మనకు మార్గదర్శకంగా ఏర్పడుతుంది,

మన మనస్సు అనేక శక్తులకు నిలయం వంటిది. అయితే మన మనసులో దాగియున్న శక్తుల నన్నిటిని మనం సక్రమంగా ఉపయోగించుకొన్ననాడు మనం ప్రపంచంలో సాధించలేని కార్యమంటూ ఏదీఉండదు. సరికదా, ప్రపంచంలోని ఉన్నత శిఖరాలను మనం అందుకోగల్గిన వార మవుతాము. మన మనసుకు తగిన శిక్షణనిచ్చి, ఏకాగ్రతతో దానిని ఉపయోగించిన నాడు అది మన జీవితంలోని అనేక లోతులను గ్రహించగలుగుతుంది, ఇది మానవుడు సంపాదించిన పరికరములలో కల్లా అత్యద్భుతమైనది.

మన మనసు ఒక విషయంపై బాహ్యంగా దృష్టిని సారించినపుడు దానిని తేరిపారచూడడం అని అంటాము, ఆ దృష్టినే అంతర్ముఖంగా సారించినపుడు దానిని ఏకాగ్రత అని అంటాము. మనం ప్రసారం చేసే మనస్సు యొక్క శక్తి అపారమైనది. దృష్టిని సారించి తేరిపార చూడడంలో అనేక పద్ధతులున్నాయి. మనస్సుకు ఒక్కొక్క పద్ధతి ఒక్కొక్క విధంగా ఒక్కొక్క

శ_క్తినిస్తుంది. ఒకరు రెండు కనుబొమ్మల మధ్య ఉన్న నుదుటిను చూస్తూ ఉండవచ్చు. కొందరు ఎదుటివాని నాసికా పుటాలను గమనిస్తూ ఉండవచ్చు. మరికొందరు ప్రాతః కాలములోని సూర్య చంద్రుల బింబములను పరిశీలించవచ్చు. అయితే వీటిని పరిశీలించడంలో కొన్ని జాగ్రత్తలను వారు తీసుకోవాలి. లేకపోయినట్లయితే వారు శారీరికంగాను, మానసికంగాను కూడా కొన్ని ఇబ్బందులకు గురికా గలిగే ప్రమాదముంది.

ధ్యానం చేసేవారు ఏదోఒక కోరికను మనసులో పెట్టుకొని ధ్యానం చేయడం కద్దు. ఒక మూర్ఖుడు గాఢంగా నిద్రపోయి మేల్కొన్న తర్వాత కూడా అతడు మూర్ఖుడుగానే మిగులుతాడు. కాని, ఆత్మకావిసానికి జ్ఞానోపార్జనకు ధ్యానం చేసేవారు ధ్యానానంతరం ఋషులుగా మారుతారు.

మనిషిలోని వ్యాకులత, చింత అతనికి మనోవేదనను కలుగజేస్తాయి. ఆధ్యాత్మికంగా ధ్యానం చేసే వారు ధ్యానంలో నిమగ్నమైపోయినప్పుడు వారిలో కూడా మనోవేదన ఉంటుంది. చింతలు కలిగిన వారియొక్క, ఆధ్యాత్మిక సంపన్నుల యొక్క మనోవేదనలు బాహ్యంగా ఒకేరకంగా ఉన్నప్పటికీ చింతలు కలిగిన వారి శరీరం చలనరహితంగా ఎట్టిమార్పులేకుండా ఉంటుంది. కాని, ధ్యానంలో నిమగ్నులైన వారి శరీరం సడలింపబడి విశ్రామంగా, నిశ్చలంగా ఉంటుంది. ధ్యానానికి మానసిక పవిత్రత అవసరం. చింతలు కలిగిన వారికి అటువంటిదేమీ అవసరంలేదు. అయితే

మహాత్ముడైన ఒక గొప్ప వ్యక్తి ప్రపంచ సమస్యలను గురించి బాధపడడం అది వ్యాకులత క్రిందకురాదు. అది మానవజాతిని గురించి ప్రేమతో నిస్వార్థంగా చేస్తున్న ఆలోచన మాత్రమే అవుతుంది. ఇటువంటి విషయాలలో ఆ వ్యక్తి యొక్క మనసు విశాలమై ప్రకృతితో ఐక్యం చెందుతుంది. దీనిని ఒక్క మాటలో చెప్పాలంటే ధ్యానం వలన విశాలదృక్పథం ఏర్పడి మనస్సు విస్తృత జెందుతుంది. కాని, చింతలు - వ్యాకులత కలిగిన వేదన వలన మనస్సు ముడుచుకు పోతుంది.

## 20 పవిత్రత కావాలి.

క్రమశిక్షణ, పవిత్రత లేని మనసుతో ధ్యానం జేసినట్లయితే అది నిరుపయోగం. అట్టివారు ఆత్మసాక్షాత్కారాన్ని పొందలేరు, ధ్యానానికి ముందు మనస్సుకు కొంత తర్ఫీదు నివ్వడం ముఖ్యం, మనయొక్క చేష్టలను, వాక్కును, ఆహార పానీయపు అలవాట్లు మొదలైన వాటిని అదుపు చేయగలగాలి. ఎవరైతే క్రమశిక్షణను కలిగి ధ్యానం చేస్తారో వారు మంచి ఫలితాలను పొందుతారు. అంతేగాకుండా, అట్టివారు మహత్తర శక్తులతో సంబంధాన్ని కలిగి యుంటారు. క్రమశిక్షణ లేని అపవిత్రమైన మనస్సు ప్రయోజన కరమైన ఫలితాలను వేటినీ యివ్వలేదు. అయితే ధ్యానంతో నిమగ్నమైన మనస్సు ఎప్పుడూ కూడా సృజనాత్మకంగానే ఉంటుంది.

సాధకుడు ధ్యానాన్ని ఎలా చేయాలో తెలుసుకున్ననాడు. ఆతడు తన మనోవేదనల నుండి విముక్తిని పొందగలడు. ద్వేషం మానసిక వేదన మనసుకు శాంతి లేకుండా చేస్తాయి. మానసిక పవిత్రత లేకుండా సమాధి పొందడానికి ప్రయత్నం చేసే సాధకులు తరచు ఆశాభంగం పొందడం కద్దు. మానసిక అపవిత్రత సమాధి స్థితిని పొందాలని ఆశించేవారికి అనేక అడ్డంకులను కలుగజేస్తుంది. సమాధి అనేది సర్వోత్కృష్టమైన చైతన్య స్థితి. ఇంద్రియాల నుండి మనస్సును అంతరంగానికి మరలించి చైతన్య స్థితిని పొందడానికి కొన్ని చిట్కాలున్నాయి. అటువంటి స్థితిని పొందినప్పుడు సాధకుడు ఇంద్రియ సుఖాలకు గాని తదితర బాధలకు గాని గురి కాడు. అట్టి చైతన్య స్థితిని పొందిన సాధకుడు తాను సాధించిన అద్భుత శక్తులవల్ల ఇతరుల బాధలను కూడా తొలగించగలిగిన వాడు కాగలుగుతాడు.

మానవుడు తన జీవితం యొక్క ఆశయాన్ని, ప్రాధాన్యతను తెలుసుకుని జీవించిననాడు వాటిని సాధించడానికి తన చర్యలన్నింటిని ఆ వైపునకే మరల్చి కృషి చేస్తాడు. అటువంటి వానికి జీవితంలో అసాధ్యమనేది ఏమీ ఉండదు. అయితే జీవితం యొక్క ఆశయాన్ని గురించి తెలుసుకొనలేనివారు అనేక దుఃఖాలకు లోనవుతూ ఉంటారు.

మానవుడు తన జీవితంలో అనుసరించవలసిన విధ్యుక్త ధర్మాలను పాటించితీరాలి. ఇది ప్రకృతి విధించిన శాసనం.

అయితే ఒక్కొక్కప్పుడు తాను నిర్వహిస్తున్న విధ్యుక్త ధర్మాలే అతన్ని ఒక బానిసగా తయారుచేస్తాయి. స్వార్థ త్యాగంతోను, అతి నిపుణతతోను తమ విధ్యుక్త ధర్మాలను నిర్వహిస్తున్న వారిని అవి ఏ విధంగాను బాధించవు. ప్రేమానురాగాలతో మానవుడు నిర్వర్తించే సమస్త కార్యాలూ దాస్యవిమోచనకు దారి తీస్తాయి. మనం మన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడంలో దాపరికం లేని మనసును కలిగియుండాలి.

నీవు మానసిక సంకల్పం ద్వారా కూడా ప్రజలకు ఎంతో గొప్ప సేవ చేయగలవు. మానసిక సంకల్పం అంటే ఏకాగ్ర చిత్తంతో ధ్యానాన్ని, ఆధ్యాత్మిక క్రమశిక్షణను అలవాటు చేసుకుని సంపాదించిన మానసిక శక్తి అని అర్థం, ఈరోజున ప్రజలకు వైద్యులు అందిస్తున్న వైద్య సేవలో ఈ మానసిక సంకల్ప శక్తి కొరవడినది.

ధనవంతులైనవారు ప్రతి వస్తువును డబ్బుతో కొనాలని అనుకుంటూంటారు. చివరకు సర్వసంగపరిత్యాగులైన సన్యాసులకు కూడా ధన ప్రలోభం చూపించడానికి వారు వెనుదీయరు, కాని, నిజంగా సర్వసంగపరిత్యాగం చేసినవారిని ఈధనం ప్రలోభ పెట్టలేదు. అత్యున్నతమైన దైవ సంపదను అందుకునే అట్టి మహాత్ములు ప్రాపంచిక భోగాలకు, అకర్షణలకు ప్రలోభపడరు. అయితే జీవితంలో సన్యాసాశ్రమం పట్ల మక్కువ కలిగి దానిని స్వీకరించాలని ప్రయత్నం చేసే కొంత మంది ఆరంభ

కులు ఇటువంటి ఆకర్షణలకు గురికావడం కద్దు. ఇటువంటి వాటివల్ల జీవితంలో దెబ్బతిన్నవారు కూడా కొందరున్నారు. మరి కొంతమంది మానసిక అశాంతికి గురైనవారు ఉన్నారు. ప్రాపంచిక సుఖాలు, భోగాలు నిస్సందేహంగా చాలా శక్తిమంత మైనవి. ఇటువంటి భోగభాగ్యాల కన్నింటికి కట్టుబడి ఉండడ మంటే అజ్ఞానాన్ని కల్గియుండడమన్నమాట. ఇటువంటి ప్రపంచ ప్రలోభాలకు, ఆకర్షణలకు లొంగకుండా యుండడానికి ఏకాగ్రతతో కూడిన మనసు, దృఢసంకల్పం, వీటినన్నిటిని మించిన దైవ సహాయం ఉండాలి.

ఆత్మసాక్షాత్కారం పొందగోరే వారికి ఆధ్యాత్మిక వాతావర ణాన్ని కలుగజేయగలవు. పవిత్రమైన హిమాలయ పర్వతాలు. అవి అత్యంత అందమైనవి, అహ్లాదకరమైనవి. హిమాలయ పర్వతముల కంటె ఎంతో అందమైన ఇతర పర్వతములు కూడా దేశంలో ఉన్నప్పటికీ హిమాలయ పర్వతములకు ఒక ప్రత్యేకత ఉన్నది, ఇవి ఆధ్యాత్మిక వాతావరణమును కలిగి యుండడమే గాక, హిమా లయాలనే తమ నివాసగృహాలుగా ఏర్పరచుకొన్న మహర్షులను కలుసుకొని విజ్ఞానం పొందే అవకాశం ఇక్కడ ఉన్నది.

## 21 గురువు

మానవ జీవిత ధ్యేయం పరిపూర్ణత్వాన్ని కలిగియుండడం. అయితే మానవుని శక్తి సామర్థ్యాలు చాల పరిమితమైనవి. కేవ లం మానవుని ప్రయత్నం ద్వారా మాత్రమే అతనికి సుఖాలు

కలగవు. అవి భగవంతుని కటాక్షం వల్ల మాత్రమే సంప్రాప్తం కాగలవు. భగవంతుని కటాక్షం, గురుకృప కలిగినవారు అదృష్ట వంతులు.

గురువుగారు వేరు, బోధకుడు వేరు. గురువు అనే పదం 'గు' "రు" అనే రెండు అక్షరములతో కూడినట్టిది. గు అనగా "చీకటి" "రు" అనగా వెలుతురు అని అర్థం. అజ్ఞానమనే చీకటిని పోగొట్టు వాడు, గురువు అని పిలువ బడతాడు. పాశ్చాత్య దేశాలలో గురువు అనే పదాన్ని తరచు అసందర్భంగా వాడుతూ ఉండడం కద్దు. భారత దేశంలో ఈ పదాన్ని చాల గౌరవ ప్రదమైన భావంతో వాడబడుతూ ఉంటుంది. పవిత్రమైన హృదయంగల జ్ఞానులను సంబోధించేటప్పుడు ఈ "గురు" అనే పదం వాడుతూ ఉంటారు. ఇది చాలా పవిత్రమైన పదం. గురు అనేది సాంప్రదాయపరంగా వస్తున్న పదం. గురు అనగా విజ్ఞాన సాగరం అని అర్థం. ఈ విజ్ఞాన సాగరంలోని పవిత్ర జలాలు అనేక కాలువలలోకి ప్రవ హిస్తూంటాయి.

సామాన్యుడైన మానవుడు ఎన్నడూ గురువుకాలేడు. ఎవ రైనా నీవద్దకు వచ్చి "నన్ను ఆరాధించు" అని అధికారయుతంగా ఆదేశిస్తే అట్టివానిని ఎన్నడూ నమ్మకు. బుద్ధుడు, క్రీస్తు వంటి వారు కూడా తమను ఆరాధించమని ఎన్నడూ ఎవరిని అడుగలేదు. గురువు అనేవాడు మాత్రమే నీ అంతిమ ధ్యేయం అని నీవు ఎన్నడూ భావించకు. నదిని దాటడానికి ఉపయోగించే నావ వంటి

వాడు గురువు. అందుచేత నీవు మంచి నావను ఎన్నుకోవడం ముఖ్యం అని గ్రహించు. చిల్లు నావను ఎన్నుకోవడం వల్ల ప్రమాదం సంభవిస్తుంది.

మనస్సంకల్పం యొక్క శక్తిని గురించి ఆధునికులెవరికి అంతగా తెలియదు. ఈ శక్తి మూడు విధాలు. ఒకటి క్రియాశక్తి రెండవది ఇచ్ఛాశక్తి, మూడవది జ్ఞానశక్తి. ఈ మూడుశక్తుల ద్వారా మనస్సంకల్పం అనే శక్తి తన ప్రభావాన్ని చూపుతూ ఉంటుంది. ఈ శక్తి కొన్ని సందర్భాలలో మందకొడిగాను, మరి కొన్ని సందర్భాలలో చురుకుగాను ఉండవచ్చు. క్రియాశక్తి ద్వారా మనం పనులను చేస్తు ఉంటాము. ఇచ్ఛాశక్తి ద్వారా మనం సంచరిస్తూ ఉంటాము. జ్ఞానశక్తి ద్వారా నిర్ణయాలను తీసుకొంటాము. ఈ మూడింటిలోను ఎవరు ఏ శక్తినైనా అవలంబించి వృద్ధి చేసుకొనవచ్చును. కొందరు యోగులు నిపుణతతో వ్యవహరించడం ఏలాగో తెలుసుకొనడం వల్ల ప్రపంచంలో వారు విజయం పొందడం జరుగుతున్నది. ఇతరులు తమ సంకల్ప శక్తిని అభివృద్ధి పరచుకొని దానిని తమ మాటల ద్వారాను, చేతలద్వారాను వ్యక్తం చేసి విజయం సాధిస్తున్నారు.

గురువులైన వారి చర్యలు చాలవిచిత్రంగా ఉంటాయి. వారు ప్రపంచంలోని ఏ మూలనుండైనా గాని లేక ఇతర ప్రపంచం నుండి గాని తమ శిష్యులకు సహాయపడుతూ ఉంటారు. తమ శిష్యులకు సహాయపడడానికి, వారిని మంచి మార్గంవైపు నడిపించ

డానికి, తగు రక్షణ కల్పించడానికి అట్టి గురువులు తమ భౌతిక శరీరాలతో ఉండనవసరం లేదు.

దైవకృప వల్లనే తాము ఆత్మ సాక్షాత్కారం పొందినట్లు చాలమంది భావిస్తారు. అది నిజం కాదు. సాధకుడు తనకు సాధ్యమైన అన్ని పద్ధతులలోను దైవ సాక్షాత్కారానికి చిత్తశుద్ధితో కృషిచేసి, అలసిపోయినపుడు నిస్పృహతో భక్తి పారవశ్యంలో గట్టిగా రోదిస్తాడు. ఆ తర్వాత అతడు పరవశతను జెంది పరమానంద స్థితిని చేరుకుంటాడు, అది భగవంతుని కటాక్షం వల్ల కలిగే స్థితి. అట్టి స్థితిని పొందడం నీ యొక్క ఆత్మ విశ్వాసం మీద, స్థిరమైన చిత్తశుద్ధితో కూడిన కృషి మీద ఆధారపడి ఉంటుంది.

సాధకుడు ఆత్మ విశ్వాసంతోను, చిత్తశుద్ధితోను, నిజాయితీతోను సాధన చేసిననాడు అంతర్గతంగా అతనికి అడ్డుతగిలే అతి సూక్ష్మమైన ఆటంకాలను గురువు తొలగిస్తాడు. ఆత్మ సాక్షాత్కారానికి సంబంధించిన అనుభవం గురువు - శిష్యుడు ఇద్దరు కలిసి చిత్తశుద్ధితో చేసే కృషి మూలంగా కలుగుతుంది. నీవు నీ విద్యుక్త ధర్మాన్ని హృదయ పూర్వకంగా నిర్వర్తించిన నాడు దాని ఫలాలను నీవు ఆనందంతో అనుభవించగలవు. నీకు కలిగే ఆత్మశక్తి భగవంతుని కృపవల్ల గురువు ద్వారా లభిస్తుంది.

నీవు నీ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకొని పవిత్రవంతుడవు కమ్ము, నీలో శాంతి, సాధు స్వభావాలతో కూడిన

బలాన్ని పెంపొందించుకొనుము. అప్పుడు భగవంతుడు నీ వద్దకు వచ్చి ఇలా అంటాడు. "నీవు నివసిస్తున్న బొందిలో ప్రవేశించా లని కోరుకుంటున్నాను." అట్టి పరిస్థితిని చవిచూడడానికి సిద్ధంగా ఉండు. నీలోని కల్మషాలను తొలగించి వేసుకొనుము. అప్పుడు నీవు దేనిని గురించి సత్యాన్వేషణ చేస్తున్నావో, ఈ మూలమున కంతకు కారణమని గ్రహించ గలుగుతావు.

## 22. నీవే మంచి శిల్పివి

నీ అదృష్టాన్ని నిర్ణయించుకొనే శక్తి నీ చేతిలోనే ఉంది. జీవితమంటే పుట్టుట, గిట్టుట అనే రెండు ప్రధాన సంఘటనలతో కూడినట్టిది. జీవిత ధ్యేయం ఏమిటో నీవు తెలుసుకోకుండా నిర్లక్ష్యం చేశావు. ఆ కారణం చేతనే నీవు బాధలు పడడం జరుగుతున్నది. ఈ రహస్యాన్ని నీవు గ్రహించిననాడు నీకు విముక్తి లభిస్తుంది.

తెల్లవారు ఝామున మూడు గంటల నుండి ఆరు గంటల వరకు ధ్యానం చేయటానికి మంచి సమయంగా నిర్ణయించబడింది. అందుచేత రాత్రి 8-10 గంటల మధ్య నిద్రకు ఉపక్రమించి తెల్లవారు ఝామున 3 గంటలకు అనగా బ్రాహ్మీ ముహూర్త సమయములో మేల్కొనుటకు ప్రయత్నించు.

జీవిత మార్గానికి సంబంధించినంతవరకు ఋషుల జీవిత విధానము, వారు నివసిస్తున్న వాతావరణము చాల వాస్తవముగా ఉంటాయి. అయితే ప్రాపంచిక విషయాలకు కూడా జీవితంలో

కొంత విలువ ఉంది. కాని అసలు వాస్తవికతను మరిచి పోవడం వల్ల మనం చేసిన కృషి అంతా వ్యర్థమవుతున్నది. కొందరు సామాన్య మానవుల నిత్య జీవిత విధానంలో కొన్ని అస్పష్టమైన పద్ధతులు కనిపిస్తాయి. వారిలోని అజ్ఞానాన్ని తొలగించడం ద్వారా ఆ అస్పృష్టతతోకూడిన భావాలను మనం పరిష్కరించవచ్చు.

నీ జీవితాన్ని తీర్చిదిద్దుకొనే శిల్పివి నీవే. నీ తత్వాన్ని నీవే నిర్ణయించుకో, నీ ఇష్టా యిష్టలను నీవేనిర్ణయించుకో. సరైన తీరును నీవు కలిగియుండని నాడు నీవు నిర్మించుకున్న భవన మంతా కదలిపోతుంది. ఈ సత్యాన్నినీవు గ్రహించిన నాడు నీవు అంతర్ముఖంగా పయనించి అంతరాత్మని దర్శించడానికి ప్రయత్ని స్తావు. అప్పుడు నీవు వివిధ స్థాయిలలో నున్న చైతన్యాన్ని తెలుసు కుంటావు. నీలోని శక్తిని నీవుగ్రహిస్తావు. నీవు పరిపూర్ణతను సాధించడానికి ఆ అంతశ్శక్తియే మూలకారణ మవుతుంది. మన మహర్షులు ఈ సత్యాన్ని తమ అనుభవాల ద్వారా ఋజువుచేశారు. అయితే ఆధునిక మానవుకు మాత్రం దీనిని అర్థం చేసుకోలేదు.

## 23. మంత్రం విశిష్టత

మంత్ర మనేది మానవునికి ఆధ్యాత్మిక సంపన్నమైన ఒక మార్గదర్శి. అది మానవునిలోని మృత్యుభయాన్ని పోగొట్టి. ధైర్యంతో జీవితంలోని అవతలి తీరాన్ని అందుకోవడానికి దోహదం చేస్తుంది.

జీవితంలోని రెండు సంఘటనలను అందరూ ప్రధానంగా పేర్కొంటూ ఉంటారు. అవి పుట్టుట, గిట్టుట. హిమాలయాలలోని యోగులు, మహర్షులు వంటి వారి దృష్టిలో ఈ రెండు సంఘటనలు చాల అల్పాతి అల్పమైనవి. ఆధునిక మానవులు జననం యొక్క రహస్యాలను తెలుసుకొనటానికి ఎన్నో పరిశోధనలు చేశారు. అదొక ఆనందకరమైన సంఘటనగా చిత్రించుకున్నారు. అయితే వారికి జీవితంలో సరైన ఆధ్యాత్మిక దృక్పథం లేక పోవడం చేత మరణం యొక్క మర్మాన్ని వారు తెలుసుకోలేక పోయారు. కాని, యోగియైన వానికి మాత్రం జీవితంలో అన్ని సందర్భాలలో జరిగే మార్పులాగే మరణమనేది కూడా శరీరంలో జరిగే ఒక మార్పుగా కనిపిస్తుంది. ఆధునిక మానవులు ఈ విషయంలో తగిన విజ్ఞానాన్ని పొందడం అవసరం. అప్పుడు వృద్ధాప్యంలో కలిగే కష్టాలకు, సంఘం చేత తాము అశ్రద్ధ చేయబడిన సంఘటనలకు వారు ఎక్కువగా విచారించరు.

ఋషులు, యోగులు యైనవారు అతి చిన్న విషయాలైన జనన, మరణాలను గురించి ఎక్కువగా పట్టించుకోరు. వారు అన్ని భయాలకు దూరంగా ఉండి స్వేచ్ఛగా వ్యవహరిస్తారు. "ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా జీవించండి" అనేది హిమాలయాలలోని ఋషులు మానవజాతికి ఇచ్చే మొదటి సందేశం. భయం లేకుండా జీవించడం ఆత్మసాక్షాత్కారం పొందడానికి గల మార్గాలలో ఒకటి.

దీర్ఘకాలం జీవించడానికి మూడు సూత్రాలున్నాయి. క్రమశిక్షణతో కూడిన జీవితం గడుపుతూ మహోన్నతమైన యోగుల శక్తులను కలిగియుండడం ద్వారా ఎక్కువ కాలం జీవించవచ్చు. ఒక శరీరం నుండి మరణానంతరం మరొక శరీరం లోనికి ప్రవేశించి జీవించడం వల్ల గత శరీరం నుండి పొందిన అనుభవాల ద్వారా చైతన్యవంతంగా జీవించవచ్చు. ఇది రెండవ సూత్రం. ఆత్మసాక్షాత్కారం పొందడమే ఒక స్వేచ్ఛ వంటిది. అటువంటప్పుడు శరీరమనే జీర్ణమైన వస్త్రాన్ని పట్టుకొని వ్రేలాడ నక్కరలేదు. కట్టుకున్న బట్ట వంటిది ఈ బొందు అనే భావం నీలోకలుగుతుంది. ఇది మూడవ సూత్రం.

పూర్వం మానవుని మేధస్సు ఎదగని కాలంలో "తూర్పు తూర్పే, పడమర పడమరే," అనే లోకోక్తి ఉండేది. ఇప్పుడు ఆధునిక మానవుడు చంద్రలోకాన్ని కూడా చేరుకున్నాడు. పాశ్చాత్యదేశాలు సాంకేతికంగా పురోగమిస్తే, ప్రాచ్యదేశాలు (తూర్పు దేశాలు) ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితిని అందుకున్నాయి. ఈ రెండు దేశాల మధ్య సరైన సదవగాహనను కలుగజేసి, సమన్వయ పరిచే వంతెనను మనం ఎందుకు నిర్మించకూడదు? పాశ్చాత్య దేశాలు తూర్పుదేశాల కృషిలో నిస్సందేహంగా భాగం పంచుకొని తీరాలి. ఆ విధంగానే ప్రాచ్యదేశాలు కూడా పాశ్చాత్య దేశాల కృషికి ఎంతో కొంత దోహదం చేయాలి. ప్రాచ్యదేశాల నుండి వీచే పరిమళాన్ని స్వీకరించకుండా పాశ్చాత్య దేశాలలో ప్రభవించే పుష్పం ఎన్నటికీ వికసించదు.

# 24. ప్రేమ సిద్ధాంతం

సువిశాలమైన దృక్పథాన్ని, భావసంపదను కలిగినట్టిది హిందూమతం, దానికి హద్దులు, అవధులు, అడ్డుగోడలు ఏమీ లేవు. అన్ని మతాలను తనలో జీర్ణం చేసుకోగలిగే శక్తి హిందూ మతానికి ఉంది.

హిందూ మతం నుండి పుట్టిన బౌద్ధమతపు బిడ్డవలెనే జుడాయిజం నుండి క్రైస్తవమతం అనే బిడ్డ పుట్టింది. ప్రపంచం లోని ఈ రెండు మతాలు శతాబ్దాల తరబడి వస్తున్న అనేకమైన మార్పులను, రకరకాల పరిణామాలను తమలో విలీనం చేసుకొన్నాయి. గొప్ప పేరు పొందిన ఈ రెండు మతాలలోను కొన్ని ప్రధాన సిద్ధాంతాలు ఇంచు మించు సమంగానే వున్నాయి.

మానవుల మనస్సులలో కలిగే అధమ స్థాయికి చెందిన ఇంద్రియ పరమైన ఆలోచనలను ఈ రెండు మతాలు కూడా నిరసించాయి. మనలోని ఈ దుష్ట ఆలోచనలకు మూలకారణం ఇంద్రియ నిగ్రహ లోపమేనని ఈ రెండు మతాలు నమ్మాయి. ఈ రెండు మతాలు కూడా మానవజాతి యొక్క బాధలను గురించి. వాటిపై మనం చూపించవలసిన సానుభూతిని గురించి వాస్తవిక దృష్టితో చర్చించాయి. ఈ రెండు మతాలు కూడా ప్రధానంగా ప్రేమ సిద్ధాంతాన్ని ఆకళింపు చేసుకుని, ఆచరణలో పెట్టాయి. ఆ ప్రేమ సిద్ధాంతము చివరకు ఎంతవరకు వెళ్ళిందంటే ఇతరులకు సేవ చేయడంలోను, తమవలె ఇతరులను ప్రేమించడంలోను

ఇతరుల కొరకు అవసరమయితే మరణాన్ని కూడా ఎదుర్కొనడం లోను ఈ రెండు మతాలు వెనుదీయలేదు. ఈ రెండు మతాల వారు కూడా స్వార్థ త్యాగంతో కూడిన ప్రేమ ఎదుటి మనిషిలో ఉండాలని ముఖ్యంగా కోరుకున్నారు. ఈ సిద్ధాంతాలను తమ అనుచరులలో కూడ పెంపొందించడానికి వారు కృషి చేశారు. క్రైస్తవ మతంలోని ప్రేమ సిద్ధాంతం కంటే బౌద్ధమతంలోని ప్రేమసిద్ధాంతం హద్దులులేనంత విశాలమైనది. క్రైస్తవమతం యొక్క ప్రేమసిద్ధాంతం మానవ జాతి వరకే పరిమితమైనది. కాని, బౌద్ధ మతం ఎంత వరకు వెళ్ళిందంటే ప్రాణమున్న ప్రతి జీవికి అనగా సచేతనమైన అన్ని జంతువులకు కూడా ఈ ప్రేమ సిద్ధాంతాన్ని వర్తింప జేసి అమలు పరచడంలో కృతార్థత చెందింది. క్రైస్తవ మతం మానవ జీవితాన్ని విశ్లేషణ చేసి. వేదాంతంతో ముడి పెట్టి ఆగిపోయింది. కాని బౌద్ధమతం మానవ జీవితాన్ని హేతు వాద దృష్ట్యా పరిశీలించి చివరకు మానవుడు నిర్యాణం చెంద డంతో తన ఆలోచనను విరమించింది. బౌద్ధ సన్యాసం శాంతిని ప్రభోదించింది, క్రైస్తవ సన్యాసం ఆనందాన్ని ప్రభోదించింది. కాని, రెండు మతాలయొక్క ఆలోచనలు ప్రపంచం ఇవ్వలేని శాంతి, ఆనందముల స్థితి వరకు వచ్చి నిలిచిపోయాయి. బౌద్ధ మతం క్రైస్తవ మతం వలె స్వేచ్ఛను గురించి గట్టిగా చెప్పింది. కాని, నైతిక జీవితాన్ని ఆచరించడంలో రెండు మతాలు కూడ క్రమశిక్షణ మంచి అలవాట్లు అలవడ చేసుకొనడం మొదలగు వాటిని గురించి నొక్కి చెప్పాయి. విశాలమైన భావాలను ప్రభో దించడంలో ఈ రెండు మతాలు ఎక్కువగా విభేదించలేదు.

"సర్వేజనాః సుఖినోభవంతు!" అంటూ హిందూమత

ప్రజలపై ప్రేమామృతాన్ని కురిపించింది. ప్రేమ సిద్ధాంతంతో ప్రపంచాన్నే జయించ వచ్చునని ఉద్బోధించింది. శత్రువుపట్లకూడ ప్రేమను ప్రదర్శించమని ఆదేశించింది.

అంతటితో ఆగక "లోకాస్సమస్తాః సుఖినోభవంతు" (సమస్తలోకాలు సుఖంగా ఉండుగాక!) అని తన ప్రేమ సందేశాన్ని ఒక్క భూలోకానికే పరిమితం చేయకుండా హిందూ మతం దానిని విస్తృతపర్చి, సమస్తలోకాలకు అందజేసింది. ఇది హిందూ మతంలోని విశిష్టత.

## 25 మృత్యుభయం

మృత్యువు అనేది శరీరంలో కల్గే ఒక ప్రక్రియ వంటిది. అది మానవ జీవితంలో తప్పని సరిగా వచ్చేమార్పు. అందుచేత మృత్యువాత పడబోతున్న మనిషికి మానసికంగా దానిని గురించి అవగాహన కలుగజేయాలి. ఈ తప్పనిసరి మార్పునే మరణమని అంటారు. నిజానికి ఇది బాధాకరమైనది కాదు. అయితే చనిపోవడం కంటే చనిపోతామనే భయం మాత్రమే మృతి చెందే వానికి అనేక దుఃఖాలను కలుగ జేస్తుంది. ప్రపంచంలో విజయం సాధించడానికి ఆధునిక మానవునికి అనేక రకాలైన విద్యలను గురించి చెప్పడం జరిగింది. కాని మృత్యుభయం నుండి తప్పించుకునే విజ్ఞానాన్ని గురించి అతనికి ఎవ్వరూ ఏమీ చెప్పలేదు. మరణమంటే భయంలేకుండా ఉండేటట్లు మానవుణ్ణి తయారు చేయడం చాలా అవసరం.

మరణం అనేది బాధాకరమైనది ఏమీ కాదు. చనిపోతామనే భయాన్ని కలిగియుండడంమాత్రమేచాలా బాధాకరమైనదనిగుర్తించు

కోవాలి. మృత్యువు అనేది శరీరంలో కలిగేఒక ప్రక్రియ వంటిది కావడం మూలంగా ఎవరూ కూడా ఇదే శరీరంలో ఎల్లకాలమూ జీవించలేరు. అది మార్పుకి, క్షయానికి, మరణానికి లోబడి జరిగే పరిణామం. దీనిని అందరూ బాగా అర్థం చేసుకోవాలి. జీవితాన్ని పట్టుకొని వ్రేళ్ళాడే తత్వం నుండి తప్పించుకొని స్వేచ్ఛను పొందే శక్తిని గురించి కొందరికి మాత్రమే తెలుసు. దానినే యోగమని అంటారు. అయితే అది సాధారణంగా ఆధునిక ప్రపంచంలో అందరూ చెప్పేయోగం వంటిది కాదు. ఇది ఆధ్యాత్మిక ధ్యానానికి సంబంధించిన అత్యున్నతమైన స్థితి. నీవు ధ్యానంచేసే సరైన పద్ధతిని తెలుసుకొన్ననాడు నీవు నీ శరీరము యొక్క, మనస్సు యొక్క, ఆత్మయొక్క చర్యలన్నింటిపైన ఆధిపత్యాన్ని సంపాదించగలవు. మనసుకి, శరీరానికి గల సంబంధం ప్రాణాయామమును బట్టి ఏర్పడుతుంది. ఉచ్ఛ్వాస, నిశ్వాసములు ఎప్పుడైతే పనిచేయడం ఆగిపోతాయో అప్పుడే మనస్సుకు ప్రాణంతో సంబంధం తెగిపోతుంది. అదే మృత్యువు. అయినా నీవు ఉంటావు.

## 26. మహర్షుల సందేశం

హిమాలయాలలో జీవించే మహర్షుల యొక్క సందేశం ఒక కాలానికి సంబంధించినది కాదు. అది అన్ని కాలాలకు, ఎల్లప్పుడూ ఉపయోగించే సందేశం.

అన్ని రకాల భయాల నుండి వైదొలగి స్వేచ్ఛను కలిగియుండమని" చెప్పడమే పవిత్రమైన హిమాలయా పర్వతాలలో నివసించే మహర్షులు యిచ్చే ప్రథమ సందేశం,

"నీలో దాగియున్న సత్యాన్ని తెలుసుకో" అని ఆ మహర్షులు చెప్పిన రెండవ సందేశం. ఎట్టి మత ప్రభావం గాని, ఎట్టి సంస్కృతీసంపర్కం గాని లేకుండా కేవలం ఆధ్యాత్మిక చింతనను గురించి ప్రచారం చేసే ఒక సాధనగా నీవు తయారు కావాలని" హిమాలయాలలోని మహర్షులు హితోక్తి చెబుతూ ఉంటారు.

తపస్స్వాధ్యాయ నిరతులై, నిగ్రహానుగ్రహ సమర్థులై త్రికాలజ్ఞులైన మహర్షుల ఆధ్యాత్మిక విజ్ఞానానికి ఆధునిక శాస్త్రీయ విజ్ఞానం సరిరాదు. ఆధునిక శాస్త్రీయ విజ్ఞానానికే తగిన శక్తి ఉంటే సమస్తమైన ఆధ్యాత్మిక ప్రయోగాలను శాస్త్రీయంగా పరిశోధించ గలగాలి. అప్పుడు శాస్త్రీయ విజ్ఞానం విశిష్టత లోకానికి వెల్లడవుతుంది.

అయితే శాస్త్రీయ విజ్ఞానానికి కొన్ని పరిమితులు, పరిధులు ఉండడం వల్ల ఆ శాస్త్రం ఆధ్యాత్మిక ప్రయోగాలను పరిశోధించి సాధించలేదు. దానిని మహర్షులు మాత్రమే తమ దివ్య జ్ఞానంతో సాధించగలరు.

ఈ సందర్భంలో మనం ఒక సత్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. మహర్షులు తమ దివ్య శక్తులతో, దివ్యజ్ఞానంతో ఎప్పుడు ఏమి జేసినా, అది మానవాళి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనే చేస్తూ ఉంటారు. వారు చేస్తున్న కృషికి మనవైపు నుండి కూడా కొంత ప్రతిస్పందన రావాలి. అప్పుడే మనం మహర్షుల మార్గాన్ని అనుసరించి ప్రపంచ కళ్యాణానికి తోడ్పడిన వారము కాగలము. ఆనాడే విశ్వమానవ శ్రేయస్సుకు మహర్షులు చేస్తున్న కృషి కూడా ఫలిస్తుంది.

సమాప్తం.

రామాయణములోని రసవత్తర ఘట్టాలు

# శ్రీ సుందరకాండ

ప్రాశస్త్యము :- పారాయణ విధానము.

## సంకలనం : శ్రీ గోపరాజు వెంకటానందము

ACC NO. 2220

సర్వశాస్త్రములలోని రహస్యములను తెలిపే మహాకావ్యము రామాయణమైతే, సర్వాభీష్ట సిద్ధిని, సర్వానిష్ట నివారణాన్ని, సర్వశత్రు విజయాన్ని కలుగజేసేది పవిత్రమైన పారాయణ గ్రంథము శ్రీ సుందరకాండ.

808.881
VEN

బ్రతకడమే భయంగా భావించి, జీవిస్తున్న ఈ రోజులలో శ్రీ సుందరకాండ పారాయణవలన మానవులకు బుద్ధి, బలం, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, అజాడ్యం, వాక్పటుత్వం కలుగగలవు.

OM. 10200

ఈ గ్రంథములో రామాయణము, సుందరకాండముల పారాయణముల విశిష్టతలను గురించి తెలియజేయడమే గాక, ఆయా పారాయణముల విధానములను కూడా సూక్ష్మీకరించి పేర్కొనడం జరిగింది. వీటితోబాటు మనోవాంఛాఫల సిద్ధికొరకు చేయవలసిన పారాయణ క్రమములు కూడా ఈ గ్రంథములో సూచించబడినవి.

మీ కోరికల సాధనకు తప్పనిసరిగా చదవవలసిన గ్రంథము.

# నిడదవోలు చరిత్ర

## రచయిత : శ్రీ గోపరాజు వెంకటానందము.

కాలానుగుణంగా కలిగే అనేక పరిణామాలకు పుట్టినిల్లయిన నిడదవోలు పట్టణము ఆంధ్రదేశ చరిత్రలో ఒక ప్రముఖ స్థానాన్ని కలిగియుంది. ఇది చారిత్రాత్మకమైన పట్టణమే గాక పురాతన పట్టణము కూడ.

"కృతయుగమందున అనెనవోలు, త్రేతాయుగమందున బెడదనవోలు ద్వాపరయుగమందున నిడుమధ్యాపురి, కలియుగమందున నిడదవోలు"

అని మెకంజీదొర వ్రాయించిన ఒక ఫియత్‌ను బట్టి ఈ పట్టణము కృతయుగమునాటిదని తెలియుచున్నది.

ఇట్టి పట్టణము పూర్వం నుండి అనేకమంది భక్తాగ్రేసరులకు, పండితులకు; శాస్త్రవేత్తలకు, కవులకు నిలయంగా ఉంటూ వచ్చింది. అంతేగాదు. నేటికీ త్రవ్వకాలలో భూగర్భంలో దాగియున్న అనేక వైష్ణవ, శైవారాధన విగ్రహాలు లభ్యమవుతూండడం కద్దు.

నిరవద్యపురం అనబడే నిడదవోలును తూర్పు చాళుక్యరాజులు, కాకతీయులు పరిపాలించారు. 13వ శతాబ్దారంభంలో కాకతీయ గణపతి దేవుడు తన కుమార్తె వీరరుద్రమదేవిని నిరవద్యపుర పరిపాలకుడు వీరభద్ర చాళుక్యుని కిచ్చి వివాహము జేసెను. ఈ విధంగా ఓరుగల్లు రాజ్యానికి చెందిన వీరరుద్రమదేవి నిడదవోలు వారి కోడలుగా చరిత్ర ప్రసిద్ధి కెక్కింది.

ఇటువంటి అనేక ఆశ్చర్యకరమైన పౌరాణిక, చారిత్రాత్మక సంఘటనలతో కూడినదే "నిడదవోలు చరిత్ర". చారిత్రక విషయముల యందు ఆసక్తిగల ప్రతివారు తప్పనిసరిగా చదవదగ్గ గ్రంథము.